
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 07 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 341/ పేజీలు : 8 / వెల : రూ.5/-

వల బరువెక్కింది..



ఆంధ్రప్రదేశ్ ఓటర్లు @ 4,14,40,447.. పెరిగిన

## పోలింగ్ కేంద్రాలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10, 81,814, పురుష ఓటర్లు 2,02,88, 543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 18-19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.




భయపెడుతోన్న

## కొత్త వైరస్.. మరోసారి లాక్‌డౌన్ తప్పదా..?

చైనాకు రోగమొచ్చింది. ప్రపంచమంతా వణికి పోతోంది. కేసుల ఊసులేదు.. మరణాల సంఖ్య కూడా తెలియదు. చైనాలో మెడికల్ ఎమర్జెన్సీ డిక్లేర్ చేశారనే అనధికార వార్తలు.. ఈకొత్త కరోనా ప్రాణాంతకమా అంటే భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. కరోనా వేరియంట్లలాగే HMPV వైరస్ ఉపిరి తిత్తుల్ని టార్గెట్ చేస్తుంది.

..2వ పేజీలో

మన ఇళ్లపై మనమే విద్యుత్ ఉత్పత్తి...

# చేసుకోవాలి



మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలి

సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం

- వీటి కారణంగా ప్రజలపై బిల్లుల భారం తగ్గుతుంది
- ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు
- విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం ఉంది
- 60 యూనిట్లు వాడుకోవచ్చు..
- మిగతా 120 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేయొచ్చు
- ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగించుకోవచ్చు
- అదనంగా మరో రూ.5వేలు వరకు ఆదాయం వస్తుంది
- ప్రజలు భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదు..: చంద్రబాబు

**కుప్పం:** మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని.. వీటి కారణంగా ప్రజలపై బిల్లుల భారం తగ్గుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. 60 యూనిట్లు వాడుకోవచ్చు.. మిగతా 120 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేయొచ్చన్నారు. ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగించుకోవచ్చని, అదనంగా మరో రూ.5వేలు వరకు ఆదాయం వస్తుందని సీఎం వెల్లడించారు. ప్రజలు భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదన్నారు.

## పసిడి కొనుగోలులో RBI దూకుడు..

..2వ పేజీలో

ఆరాంఘర్- జూపార్క్ పైవంతెనను ప్రారంభించిన

## సీఎం రేవంత్‌రెడ్డి

గతంలో వైఎస్ఆర్ హయాంలో 11.5 కి.మీ మేర అతిపెద్ద పైవంతెన నిర్మాణం జరిగింది


- అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం
- హైదరాబాద్ నగర అభివృద్దే.. తెలంగాణ అభివృద్ధి. రోడ్ల విస్తరణ, మెట్రో నిర్మాణం, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాల్సి ఉంది
- నగర అభివృద్ధిలో భాగంగా మెట్రో విస్తరించాల్సిన అవసరం ఉంది
- మూసీ నది పునరుజ్జీవనం జరగాల్సి ఉంది
- ఆక్రమణల వల్ల హైదరాబాద్ సుందరీకరణ దెబ్బతింటోంది
- హైదరాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్, ఎంఐఎం కలిసి పని చేస్తోంది
- ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..2వ పేజీలో



**హైదరాబాద్:** ఆరాంఘర్-జూపార్కు పైవంతెనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నగరం నుంచి బెంగళూరు హైవేకు ఉన్న ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు జూపార్కు నుంచి ఆరాంఘర్ వరకు 4.08 కిలోమీటర్ల పొడవునా దాదాపు రూ.800 కోట్లతో ఈ పైవంతెనను బల్దియా నిర్మించింది.



2024లో రికార్డు స్థాయిలో తిరుమల

## హుండీ ఆదాయం

భక్తులు సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా కానుకల ప్రియుడైన శ్రీ వేంకటేశ్వరునికి వ్యవసాయ ఉత్పత్తులు, బెల్లం, నవధాన్యాలు, పశువులు, బంగారం, వాహనాలు, విలువైన రాళ్లు, విదేశీ కరెన్సీ, భూమితో సహా వివిధ కానుకలను సమర్పిస్తూ ఉంటారు. శ్రీవారికి ముడుపులు కట్టి హుండీలో భక్తులు చెల్లించే కానుకలు టీటీడీకి కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుతున్నాయి. తిరుమలేశుడి హుండీ ఆదాయం ప్రతీ నెలా వంద కోట్లు క్రాస్ అవుతుండడంతో వెంకన్న ఆదాయం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఎంతలా అంటే.. కొవిడ్ తర్వాత గత 33 నెలలుగా వంద కోట్ల ట్రెండ్ కంటిన్యూ అవుతోంది. ఈ క్రమంలోనే.. సామాన్య భక్తుల నుండి సంపన్నుల వరకు హుండీలో సమర్పిస్తున్న కానుకలతో గతేడాది శ్రీవారి హుండీ ఆదాయం 1,365 కోట్ల రూపాయలు దాటింది. హుండీ ద్వారా వచ్చే ఆదాయం సగటున సాధారణ రోజుల్లో రూ.3.6 కోట్లు, వారాంతాల్లో రూ.3.85 కోట్లుగా ఉంది. డిసెంబర్ 31న ఆలయానికి హుండీ ఆదాయం రూ.4.10 కోట్లు వచ్చినట్లు టీటీడీ తెలిపింది. గత ఏడాది సుమారు 99 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

కుప్పం రెండు రోజుల పర్యటనలో సీఎం చంద్రబాబు..

# ఆసక్తికర వ్యాఖ్యలు..!

8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదు

- గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారు..
- టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం..
- ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్దేశించుకున్నాం..
- 2024 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రెండోవసారి కుప్పంలో అడుగుపెట్టారు సీఎం
- కుప్పంలో ఉన్న 65 వేల కుటుంబాల్లో ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా, ఇంటికో ఇంటికి పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం..
- నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారన్న చంద్రబాబు..
- 1995లో సీఎంగా బాధ్యతలు చేపట్టాక, రాళ్లు, రప్పలు ఉన్న సైబరాబాద్ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసి హై టెక్ సిటీ నిర్మించాం...
- నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది...
- మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు చంద్రబాబు
- జూన్ లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తామన్నారు
- నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక
- వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాం
- స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాం..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2లో




రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పం నియోజకవర్గానికి మాత్రం ఎమ్మెల్యేనే అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందుల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై


కుప్పం నియోజకవర్గంలో రెండు రోజులపాటు పర్యటిస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు.

సూర్య
మంగళవారం 07 జనవరి, 2025

## కుప్పం రెండు రోజుల పర్యటనలో సీఎం చంద్రబాబు

# ఆసక్తికర వ్యాఖ్యలు..!

**(మొదటిపేజి తరువాయి)** కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్ధేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం(జనవరి 6) ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రెండోవసారి కుప్పం నియోజకవర్గంలో అడుగుపెట్టారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే కుప్పం విజన్ 2029లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ నియమించి కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుప్పంలో ఉన్న 65 వేల కుటుంబాల్లో ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా, ఇంటికో ఇంటికి పారిశ్రామికవేత్తను తయారుచేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత




నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్ గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ - 2029 రూపొందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారన్న చంద్రబాబు.. 1995లో సీఎంగా బాధ్యతలు చేపట్టాక, రాళ్లు, రప్పలు ఉన్న సైబరాబాద్ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసి హై టెక్ సిటీ నిర్మించానన్నారు. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కష్టపడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు చంద్రబాబు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ. నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్న చంద్రబాబు. జూన్ లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తామన్నారు. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించామని, టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టానన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళు ్తన్నామని, భవిష్యత్‌లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోందన్న సీఎం.. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా 0.5% గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.

## వల బరువెక్కింది.. లాగి చూస్తే

# దెబ్బకు షాక్..!

**అనకాపల్లి జిల్లాలో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు ఓ వింత అనుభవం ఎదురయింది. చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు వలవేశారు. అదికాస్త మరింత లోపలకు వల లాక్కెళ్లారు. ఇంతలోనే వల బరువుగా మారింది. ఏంటా అని పరిశీలిస్తే.. ఓ భారీ చేప కంటపడింది.. నల్లటి భారీ చేప తెల్లటి చుక్కలతో కనిపించింది..**

అనకాపల్లి జిల్లాలో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు ఓ వింత అనుభవం ఎదురయింది. చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు వలవేశారు. అదికాస్త మరింత



లోపలకు వల లాక్కెళ్లారు. ఇంతలోనే వల బరువుగా మారింది. ఏంటా అని పరిశీలిస్తే.. ఓ భారీ చేప కంటపడింది.. నల్లటి భారీ చేప తెల్లటి చుక్కలతో కనిపించింది.. వివరాల్లోకి వెళితే%ౌ% అనకాపల్లి జిల్లా పూడిమడక శివారు కడపల నుంచి రోజు సముద్ర వేటకు వెళు ్తంటారు. చేపల వేటే అక్కడి మత్స్యకారులకు జీవనాధారం.. సూరడ వసంతరావు ధర్మతోపాటు మరో 30 మంది వరకు మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు బయలుదేరారు. అచ్చుతాపురం రాంబిల్లి సరిహద్దు ప్రాంతంలోని సీతపాలెం తీరంలో వలవేశారు. వలన లాక్కుంటూ లోపలికి వెళ్లారు. ఇంతలో వల బరువుగా అనిపించింది. దీంతో అంతా సంబరపడ్డారు.. భారీగా చేపలు వలకు చిక్కినట్టు పంట పండిందిలే అనుకున్నారు. మెల మెల్లగా ఆ వలను లాక్కుని తీరానికి వచ్చారు. తీరానికి వచ్చే కొద్ది భారీ కాయంతో ఓ చేప కనిపించడంతో అంతా అవాక్కయ్యారు. నల్లటి చేపపై తెల్లటి మచ్చలతో ఉన్న వేల్ షార్క్ చిక్కినట్టు గుర్తించారు. అప్పటికే మత్స్యకారుల వాళ్లకు చిక్కిన కొన్ని చేపలను సైతం ఆ చేప తినేసింది. పరిమితికి మించి బరువు ఉండడంతో వల కూడా ధ్వంసం అయింది. దీంతో దాన్ని తీరంలోనే విడిచి పెట్టేశారు. తీరం వరకు వచ్చేసిన ఆ భారీ వేల్ షార్క్.. సముద్రం లోపల కు వెళ్లలేక తీరంలోనే చాలా సేపు వరకు ఉండిపోయింది. విషయం ఆ నోట ఈ నోటా పాకడంతో భారీగా ఆ చేపను చూసేందుకు తరలివచ్చారు జనం. అయితే తీరంలో విలవిలాడిన ఆ భారీ చేప.. నిరసించింది. సముద్రంలోకి నెట్టే ప్రయత్నం చేసిన మత్స్యకారుల వల్ల కాలేదు. చివరకు కొన ఊపిరితో మెల్లగా కెరటాల సహకారంతో సముద్రం లోపలకు వెళ్ళిందని అంటున్నారు స్థానిక మత్స్యకారులు. ఈ చేపను పప్పరమేను అని పిలుస్తామని మరికొందరు అంటున్నారు.

## పసిడి కొనుగోలులో RBI దూకుడు..

**876 టన్నులకు చేరిన నిల్వలు.. చైనా దగ్గర..**

**బంగారం కొనుగోళ్లలో భారత్ దూకుడు కొనసాగించింది. 2024 నవంబర్ మాసంలో భారత కేంద్ర బ్యాంకు ఆర్బీఐ 8 టన్నుల పసిడి కొనుగోలు చేసింది. దీంతో ఆర్బీఐ దగ్గరున్న పసిడి నిల్వలు 876 టన్నులకు చేరింది. నవంబర్ మాసంలో వివిధ సెంట్రల్ బ్యాంకులు 53 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయగా.. పోలండ్, ఉజ్బెకిస్థాన్ తర్వాత భారత్ మూడో స్థానంలో నిలిచింది.**




ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు తమ పసిడి నిల్వలను గణనీయంగా పెంచుకుంటున్నాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (WGC) నివేదిక మేరకు గతేడాది నవంబర్‌లో వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు ఏకంగా 53 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. ఆ నెలలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) 8 టన్నుల పసిడి కొనుగోలు చేసినట్లు డబ్ల్యూజీసీ తన నివేదికలో వెల్లడించింది. తద్వారా నవంబర్ నెలలో అత్యధిక బంగారు నిల్వలు కొనుగోలు చేసిన మూడో అతిపెద్ద కేంద్ర బ్యాంకుగా ఆర్బీఐ నిలిచింది. ఆ నెలలో ప్రపంచంలో అత్యధికంగా బంగారు నిల్వలు కొనుగోలు చేసిన దేశాల జాబితాలో పోలండ్, ఉజ్బెకిస్థాన్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

**ఆర్బీఐ వద్ద 876 టన్నుల పసిడి నిల్వలు...** గత ఏడాది 2024లో నవంబర్ నెల వరకు ఆర్‌బీఐ మొత్తం 73 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 876 టన్నులకు చేరింది. 2024లో అత్యధికంగా బంగారాన్ని కొనుగోలు చేసిన దేశంగా పోలండ్ నిలిచింది. పోలండ్ తర్వాత 2024లో అత్యధిక బంగారు నిల్వలు కొనుగోలు చేసిన కేంద్ర బ్యాంకుగా ఆర్‌బీఐ కావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్ని ఆర్థిక ఆనిశ్చితి పరిస్థితులు, యుద్ధ మేఘాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను పరిగణనలోకి తీసుకొని వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు వ్యూహాత్మకంగా బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత నవంబర్ నెలలో బంగారం ధరలు తగ్గాయి. దీన్ని బంగారం కొనుగోలుకు గొప్ప అవకాశంగా అభివృద్ధి చెందుతున్న దేశాల కేంద్ర బ్యాంకులు మలుచుకున్నాయి. భారీగా బంగారు నిల్వలను కొనుగోలు చేశాయి. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు భారీ ఎత్తున బంగారు నిల్వలు కొనుగోలు చేయడం ఓ రకంగా బంగారానికి డిమాండ్ పెంచడానికి దోహదపడ్డాయి.

**21 టన్నులు కొనుగోలు చేసిన పోలండ్..** నేషనల్ బ్యాంక్ ఆఫ్ పోలండ్ (NBP) నవంబర్ నెలలో ఏకంగా 21 టన్నుల పసిడిని కొనుగోలు చేసి అగ్రస్థానంలో నిలిచింది. 2024లో మొత్తంగా 90 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసి తన మొత్తం నిల్వలను 448 టన్నులకు పెంచుకుంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్ నవంబర్‌లో 9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసి రెండో స్థానంలో నిలిచింది. మొత్తంగా తన బంగారు నిల్వలను 382 టన్నులకు పెంచుకుంది. అలాగే కజక్‌స్థాన్ 5 టన్నుల కొనుగోలతో తన బంగారు నిల్వలను 295 టన్నులకు పెంచుకుంది.

**చైనా గోల్డ్ రిజర్వ్ ఎంతంటే..?...** కాగా చైనా నవంబరు మాసంలో 5 టన్నులు కొనుగోలు చేసి తన బంగారు నిల్వలను 2,264 టన్నులకు పెంచుకుంది. మొత్తం బంగారం నిల్వల్లో 5 శాతం చైనా దగ్గరే ఉండటం విశేషం. జోర్డాన్ 4 టన్నులు, తుర్కియే 3 టన్నులు కొనుగోలు చేశాయి.

## ఆరాంఘర్- జూపార్క్ పైవంతెనను

# ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

**(మొదటిపేజి తరువాయి)** గతేడాది డిసెంబరులో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసినా కొన్ని కారణాల వల్ల నిలిచిపోయింది. దీంతో కొన్ని రోజుల క్రితం ఓ కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఫ్లైఓవర్ ప్రారంభానికి ముందుకొచ్చింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ హయాంలో 11.5 కి.మీ మేర అతిపెద్ద పైవంతెన ( పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్) నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. తాజాగా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లోనే రెండో అతిపెద్ద పై వంతెనను నిర్మించుకొని, మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నా మని చెప్పారు. " అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. హైదరాబాద్ నగర అభివృద్ధే.. తెలంగాణ అభివృద్ధి. రోడ్ల విస్తరణ, మెట్రో నిర్మాణం, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాల్సి ఉంది. నగర అభివృద్ధిలో భాగంగా మెట్రో విస్తరించాల్సిన అవసరం ఉంది. మూసీ నది పునరుజ్జీవనం జరగాల్సి ఉంది. ఆక్రమణల వల్ల హైదరాబాద్ సుందరీకరణ దెబ్బతింటోంది. హైదరాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్, ఎంఐఎం కలిసి పని చేస్తోంది.



ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయి. " అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఐఎం నేతలు, మంత్రి శ్రీధర్‌బాబు తదితర నాయకులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో వాహనదారులు తీవ్రఇబ్బంది పడటమే కాకుండా కోట్లాది రూపాయల ఇంధనం, విలువైన సమయం వృథా అవుతోంది. నగరంలోని ముఖ్యప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్దీకరిం చేందుకు జీహెచ్ఎంసీ వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా పైవంతెనలు, ఆర్వోబీలను నిర్మిస్తూ ట్రాఫిక్ ఇక్కట్లను దూరంచేస్తోంది. ఎస్ఆర్‌డీపీలో భాగంగా సుమారు రూ.800 కోట్లతో చేపట్టిన జూపార్క్- ఆరాంఘర్ పైవంతెన పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత నగరంలో రెండో అతిపెద్ద వంతెన.

## భయపెడుతోన్న కొత్త వైరస్.. మరోసారి

# లాక్‌డౌన్ తప్పదా..?

**చైనాకు రోగమొచ్చింది. ప్రపంచమంతా వణికిపోతోంది. కేసుల ఊసులేదు..మరణాల సంఖ్య కూడా తెలియదు. చైనాలో మెడికల్ ఎమర్జెన్సీ డిక్లేర్ చేశారనే అనధికార వార్తలు.. ఈకొత్త కరోనా ప్రాణాంతకమా అంటే భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. కరోనా వేరియంట్లలాగే HMPV వైరస్ ఉపిరి తిత్తుల్ని టార్గెట్ చేస్తుంది.**




చైనాలో వెలుగు చూసిన హ్యూమన్ మెటానిమో -HMPV వైరస్..అనుకున్న దాని కంటే వేగంగానే ప్రపంచ దేశాలకు విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లో ఇప్పటిదాకా నాలుగు HMPV వైరస్ కేసులు నమోదు అయ్యాయి. ఇందులో రెండు కర్ణాటక రాజధాని బెంగళూరులో కాగా.. మరో కేసును గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గుర్తించారు. ఇక బెంగాల్ రాజధాని కోల్‌కతాలో మరో కేసును గుర్తించారు. ఐదు నెలల చిన్నారికి.. HMPV పాటిజివ్‌గా తేలింది. ఈ విషయాలను ఐసీఎంఆర్ వెల్లడించింది. ఇప్పటికే బెంగళూరులో 3, 8 నెలల వయసు కలిగిన ఇద్దరు చిన్నారులకు ఈ హెచ్ఎంపీవీ వైరస్ పాజిటివ్‌గా తేలగా.. అహ్మదాబాద్‌లో 2 నెలల చిన్నారికి ఈ వైరస్ సోకినట్లు నిర్ధారించింది. ప్రస్తుతం చిన్నారుల పరిస్థితి నిలకడగా ఉందంటున్నారు డాక్టర్లు. చిన్నారుల్లో ఎలాంటి లక్షణాలు బయటపడలేదని ICMR చెబుతోంది. పలువురు చిన్నారులకు టెస్ట్ చేసిన సమయంలో వైరస్ బయటపడిందన్న ICMR పేర్కొంది. మరోవైపు కరోనా వేరియంట్లలాగే HMPV వైరస్ ఉపిరి తిత్తులను టార్గెట్ చేస్తుంది. జలుబు, దగ్గు, శ్లేష్మం, జ్వరం.. ప్రస్తుతం ప్రపంచం కరోనాతో ఎఫెక్టయి ఊపిరితిత్తులు పూర్తిగా బలహీనపడ్డాయి..మరి ఈటైమ్‌లో ఈకొత్త వైరస్ మరింత ప్రభావం చూపుతుందా.. అసలు చైనాలో ఏం జరుగుతోంది మన దేశం ఏం చేయబోతోంది.. తెలుసుకుందాం..!

**దేశవ్యాప్తంగా నలుగురికి పాజిటివ్...** కొత్త వైరస్ బెంగళూరులో 8 నెలల చిన్నారి, 3 నెలల చిన్నారిలో HMPV ఇన్ఫెక్షన్ కనుగొన్నారు వైద్యులు. గుజరాత్‌లో 2 నెలల చిన్నారికి HMPV సోకినట్లు గుర్తించారు. కోల్‌కతాలో మరో చిన్నారికి చైనా వైరస్ లక్షణాలు కనిపించాయి. ఈ చిన్నారులు జ్వరంతో బాధపడుతున్నారు. అయితే, ఈ పిల్లలలో చైనాకు వెళ్ళిన ప్రయాణ చరిత్ర లేదు. కానీ హెచ్ఎంపీవీ తొలి కేసు గుజరాత్‌లో వెలుగు చూసింది. అహ్మదాబాద్‌లో సోకిన చిన్నారికి జలుబు, జ్వరం లక్షణాలు ఉన్నాయి. ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తర్వాత, శిశువు క్షేమంగా ఉందని, అయితే ప్రైవేట్ ల్యాబ్‌లో చిన్నారికి HMPV రిపోర్ట్ పాజిటివ్‌గా వచ్చింది. పిల్లలను బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో చేర్చిన తర్వాత ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించారు. పిల్లలిద్దరికీ బ్రోంకోప్‌న్యూమోనియా అనే న్యుమోనియా చరిత్ర ఉంది. ఇది ఒక రకమైన ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్. బ్రోంకోప్ న్యుమోనియా ఊపిరితిత్తులు, శ్వాసనాళాల్లోని ఆల్వియోలీని ప్రభావితం చేస్తుంది. కేంద్ర బృందం అత్యవసర భేటీ చైనాలో HMPV వైరస్ కేసులు పెరుగుతుండటంపై భారత్ అప్రమత్తమైంది. ఈ క్రమంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశమైంది. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతానికి భారత్‌లో ఎలాంటి ఆందోళన అవసరం లేదని సమావేశంలో నిపుణులు తెలిపారు. చైనాలో జరగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు నిపుణులు తెలిపారు. %ఔనూ% కూడా చైనాలో పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు తెలిపింది. చలికాలంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్ ఫ్లూయెంజా, %=ూఎ, ఎవీూఎ% వంటి వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జాయింట్ మానిటరింగ్ గ్రూప్ తెలిపింది. భారత్‌లో %ఎవీూఎ% వైరస్ గురించి అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు చోట్ల %=ూ×, ఎవీూఎ% వంటి పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఒక వేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా.. ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది.

**మరోసారి మాస్కులు తప్పనిసరి..!...**భారతదేశంలో HMPV వైరస్ కేసులు పెరుగుతుండడంపై భారత్ అప్రమత్తమైంది. ప్రస్తుతానికి ఎలాంటి ఆందోళన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఇక తెలంగాణ సర్కార్ కూడా అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్న వారు మాస్కులు ధరించాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో %ఎవీూఎ% వైరస్ కేసులు నమోదు కాలేదని స్పష్టం చేసింది. కానీ జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ సూచిస్తున్న జాగ్రత్తలు ఏంటో చూద్దాం.

**చేయాల్సిన పనులు, చేయకూడని పనులు:**

దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు మాస్క్ లేదా కర్చీఫ్ అడ్డు పెట్టుకోవాలి.
ఎవరికీ షేక్ హ్యాండ్ ఇవ్వకూడదు.
తరచు చేతులను సబ్బుతో కానీ శానిటైజర్‌తో కానీ శుభ్రం చేసుకోవాలి.
టిష్యూ పేపర్, కర్చీఫ్‌ని రీయూజ్ చేయకూడదు.
దగ్గు, జలుబు ఉంటే%ౌ%రద్దీగా ఉన్న ప్రదేశాల్లోకి వెళ్లకూడదు.
అనారోగ్యంతో ఉన్నవారికి దగ్గరగా ఉండకూడదు.
జలుబుతో బాధ పడేవారికి భౌతిక దూరం పాటించాలి.
కళ్లు, ముక్కు, నోటిని తరచు ముట్టుకోకూడదు.
ఇంట్లోకి తగినంత గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలి.
పబ్లిక్ ప్లేసెస్‌లో ఉమ్మి వేయరాదు.
అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం కావాలి.
మరీ ముఖ్యంగా డాక్టర్‌ని సంప్రదించకుండా మందులు వాడరాదు.

కొత్త వైరస్‌లో కరోనా లక్షణాలే..!

ఈ కొత్త వైరస్‌లో, దాదాపు కరోనా వైరస్ లాంటి లక్షణాలే ఉన్నాయి. ఇది ఒకరి నుండి ఒకరికి వేగంగా వ్యాపిస్తుంది. తుమ్ము, దగ్గు, లాలాజలం ద్వారా వ్యాప్తి చెందుతుందని వైద్యులు చెబుతున్నారు. కరోనా లాగే గాలి ద్వారా వ్యాపించగలదని డాక్టర్లు చెబుతున్నారు. ఇది న్యుమోనియా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణం అవుతుందంటున్నారు డాక్టర్లు. ఐదేళ్ల కంటే తక్కువ వయసున్న చిన్నారులు, ముఖ్యంగా శిశువులు అలాగే 65 ఏళ్ల పైబడిన వృద్ధుల్లో లక్షణాలు త్వరగా కనిపిస్తాయంటున్నారు వైద్యులు. దీర్ఘకాలిక వ్యాధులు, టీబీ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్, హెచ్ఐవీ వంటి వ్యాధులతో బాధపడేవారికి, ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు.

**HMPV వైరస్‌పై చైనా స్పందన ఇదే!...** ఇక చైనాలో విజృంభిస్తున్న HMPV వైరస్‌పై ఆ దేశం స్పందించింది. దాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నం చేసింది. ఈ వైరస్ కారణంగా ఆస్పత్రుల్లో రద్దీ పెరిగిందని వస్తోన్న నివేదికలను తోసిపుచ్చింది. శీతాకాలంలో వచ్చే ఈ శ్వాసకోశ వ్యాధుల తీవ్రత గత ఏడాదితో పోలిస్తే తక్కువగానే ఉందని చైనా పేర్కొంది. విదేశీయులు తమ దేశంలో సురక్షితంగా పర్యటించవచ్చని చైనా విదేశాంగ శాఖ వెల్లడించింది.

**రంగంలోకి ప్రపంచ ఆరోగ్య సంస్థ...** ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఇప్పటికే చైనాలో కొనసాగుతున్న చర్యలను తెలియజేయడానికి పరిస్థితిపై సకాలంలో నవీకరణలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇటీవలి సన్నద్ధత వ్యాయామాలు శ్వాసకోశ వ్యాధులలో ఏవైనా సంభావ్య పెరుగుదలను నిర్వహించడానికి భారతదేశం బాగా సన్నద్ధమైందని మరియు అవసరమైతే ప్రజారోగ్య జోక్యాలను వెంటనే అమలు చేయవచ్చని చూపించాయి.

**మొట్టమొదటి కేసు ఎప్పుడు..?...** HMPV మొట్టమొదట 2001లో కనుగొన్నారు. ఇది శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ (%=ూఎ%)తో పాటు న్యూమోవిరిడే కుటుంబంలో భాగం. %ఎవీూఎ%కి సంబంధించిన లక్షణాలు సాధారణంగా దగ్గు, జ్వరం, నాసికా రద్దీ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. అంతకుముందు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్‌కు చెందిన డాక్టర్ ఒకరు.. ఈ వ్యాధి వృద్ధులు, చాలా చిన్న పిల్లలలో ఫ్లూ లాంటి లక్షణాలను కలిగిస్తుందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

**వైరస్‌పై వైద్యుల సూచన...** శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా క్రమం తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఎవరికైనా దగ్గు, జలుబు ఉంటే, అతను చాలా మంది వ్యక్తులతో సంప్రదించకుండా ఉండాలి, తద్వారా ఇన్‌ఫెక్షన్ వ్యాపించదు' అని వైద్యులు తెలిపారు. 'దగ్గు, తుమ్ముల కోసం ప్రత్యేక రుమాలు లేదా టవల్ ఉపయోగించండి. మీకు జలుబు లేదా జ్వరం వచ్చినప్పుడు, సాధారణ మందులు తీసుకోండి, లేకపోతే ప్రస్తుత పరిస్థితికి భయపడాల్సిన అవసరం లేదు' అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## తొలగించిన ఫ్లెక్సీలను వెంటనే

# ఏర్పాటు చేయాలి

**పలుచోట్ల ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి ఫ్లెక్సీల తొలిగింపు**

**కావలి కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన వైఎస్సిపి నాయకులు**

**కావలి జనవరి 06 సూర్య న్యూస్** వైఎస్ఆర్సిపి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల పలు విభాగాలకు సంబంధించి వైఎస్ఆర్సిపి జిల్లా మరియు పట్టణ



సంబంధించి నాయకుల పేర్లను ప్రకటించిన సందర్భంగా నియోజకవర్గంలో వైస్సార్సీపీ కార్యకర్తలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తొలగించడంపై వారు మండిపడ్డారు. కావలి నియోజకవర్గం లో కేవలం వైఎస్ఆర్సిపి పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించారని మిగతా ఏ పార్టీకి సంబంధించిన వారి ఫ్లెక్స్ లను తొలిగించకుండా కేవలం వైఎస్ఆర్సిపి వాళ్ళవి మాత్రమే తొలిగించడం పై సోవవారం కావలి పట్నం లోని జిల్లా ప్రధాన కార్యదర్శి పండిటి కామరాజు ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నాయకులు అందరూ కలిసి తొలగించిన ఫ్లెక్సీలను వెంటనే ఏర్పాటు చేయాలని కావలి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కావలి వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అప్పటి నుంచి కక్ష సాధింపు చర్యలు లాగా కేవలం వైఎస్ఆర్సిపి నాయకులు పైన కార్యకర్తల పైన దౌర్జన్యాలకు పాల్పడుతూ అభిమానులు కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు చింపివేయడం కూడా సరైన పద్ధతి కాదని అన్నారు. కావలి నియోజకవర్గంలో అనేక ఫ్లెక్సీలు ఉన్నాయని అయితే తమ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఆరు ఫ్లెక్సీలు అయినటువంటి బిపిఎస్ సెంటర్ కోర్టు సెంటర్, బ్రిడ్జి సెంటర్,ఆర్టీసీ బస్టాండ్,తహసిదర్ కార్యాలయము మరియు జనతా పేటలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ముందస్తు సమాచారం లేకుండా అకారణంగా తొలగించారని మండిపడ్డారు.. అనంతరం అధికారులు ఆ ప్రాంతాల్లో వేరే పార్టీలు,అడ్వర్టైజ్మెంట్ సంబంధించిన ఫ్లెక్సీలను కూడా తొలగించాలి అని డిమాండ్ చేశారు. కేవలం ఒక పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.. నాయ్యం అందరికి సమానంగా ఉండాలి తప్ప అధికార పార్టీ కి ఒక రకంగా, ప్రతిపక్షానికి ఒకరకంగా తేడాలు ఉండకూడదు అని తెలిపారు.

## పటిష్ట బందోబస్తు నడుమ విజయవంతంగా ముగిసిన

# హైందవ శంఖారావం మహాసభ

**కృష్ణా బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్ :** గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామంలో ఈరోజు నిర్వహించిన హైందవ శంఖారావం మహాసభ కార్యక్రమాన్ని ఏలూరు రేంజ్



ఐజి జి.వి.జి అశోక్ కుమార్ ఐపిఎస్ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు ఐపిఎస్ ఆధ్వర్యంలో, పటిష్ట బందోబస్తు నడుమ, విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా నిర్వహించబడడానికి కృషిచేసిన ప్రతి ఒక్క పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఐజి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మొత్తం 1600 బస్సులు, సుమారు 5000 కార్లు మరియు ప్రత్యేక రైళ్లలో రెండు లక్షల మందికి పైగా భక్తులు రాగా వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్టంగా విధులు నిర్వర్తించారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను రెగ్యులేట్ చేయడం, వాహనాల మళ్లింపు, వాహనాల పార్కింగ్ అన్ని విషయాలలో అప్రమత్తంగా వ్యవహరించారు. ఒకవైపు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, ప్రజాజీవనానికి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తూ, ట్రాఫిక్ నియంత్రణలో సఫలీకృతమయ్యారు. సీసీ కెమెరాలతో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఎలాంటి అసాంఘిక శక్తుల ఆగడాలు లేకుండా గమనిస్తూ, ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని ముగించేలా ప్రతి ఒక్క సిబ్బంది సహకరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరితో సామరస్యంగా మాట్లాడుతూ, మర్యాదపూర్వక ప్రవర్తన కలిగి అందరితో శభాష్ అనిపించుకునేలా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా ముగించబడింది అంటే, అది అందరి సమిష్టి కృషి కారణంగానే జరిగింది. ఇదే స్ఫూర్తిని మునుముందు కొనసాగిస్తూ, ప్రతి బందోబస్తులను విజయవంతంగా నిర్వహించాలని, మరొకసారి సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో...

# స్వచ్ఛభారత్ కార్యక్రమం

**పులివెందుల జనవరి06 న్యూస్:** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జాతీయ సేవా పథకం లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు




పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు సోమవారం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం పండ్లు మరియు కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ పాల్గొన్నారు. నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడీ ప్రీస్కూల్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించారు, ఈ మూడు పాఠశాలల పరిసర ప్రాంత మురుగునీటి కాలువల పూడికలును మొత్తం తీసివేశారు. అనంతరం నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు స్వచ్ఛ భారత్ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్. జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తెర పురుగు నివారణకు చర్యలు.ఏడిఏ. వెంకటేశ్వర్లు

**సి బెలగల్ జనవరి 06 సూర్య న్యూస్** మండలంలోని గుండ్రేవుల మరియు ఎనగండ్ల గ్రామ పరిధిలో గల రైతులు సాగుచేసినటువంటి మొక్కజొన్న పంటలను జిల్లా వనరుల కేంద్రం ఎస్ .వెంకటేశ్వర్లు ఏ డి ఏ గారు, మరియు డీఆర్సీఏఓ శశిధర్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ గారు క్షేత్ర స్థాయిలో పరిశీలిం చడం జరిగినది.





అనంతరం క్షేత్రస్థాయిలో మొక్కజొన్నను పంటని పరిశీలించడం జరిగినది. మొక్కజొన్నలో ప్రస్తుతం కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మొదటగా ఫోర్టేన్జా డియో అనే మందును 7.5 గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల కొంతవరకు కంట్రోల్ చేయవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఒక ఎకరామునకు 10 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. అదేవిధంగా తొలి దశలో ఒక లీటర్ నీటికి 5 %ఎఙ్రీ% వేప నూనె కషాయాన్ని కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. రెండవ దశలో ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును లీటర్ నీటికి 0.4 గ్రాములు చొప్పున లేదా స్పైనోసాడ్ 0.3 యం.ఎల్ కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు. తర్వాత విష ఎరను ఈ ఎన్ని విధంగా తయారు చేసుకొని ఒక ఎకరామునకు 10 కేజీల తౌడు మరియు రెండు కేజీల బెల్లం 10 గ్రాముల థయోడికార్బ్ ను కలిపి మిశ్రమాన్ని కలిపి చిన్నచిన్న ఉండలుగా తయారు చేసుకొని మొక్కజొన్న సుదులలో వేసినట్లయితే ఈ కత్తెర పురుగు నివారణ ను నివారించవచ్చని వ్యవసాయ అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏంపీఈఓలు ఈశ్వర్ ఆసిఫ్, వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ అభివృద్ధి

**కార్యక్రమాలకు సత్వరమే నిధులు విడుదలకు కార్యాచరణ**

**సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణా బ్యూరో జనవరి 06సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో





మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిల్లాల్లో అమలు చేస్తున్న పథకాల వారిగా, జిల్లాలో వాటిని అమలు చేసే శాఖల వారీగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలని, దీనిపై సమీక్షించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనం ద్వారా గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య పరీక్షలు నిర్వహించుటకు షెడ్యూల్ రూపొందించాలని డిఎం అండ్ హెచ్వో ను ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలు గడువు దాటినవి కలెక్టర్ సమీక్షిస్తూ వ్యవసాయ శాఖ సివిల్ సప్లై కార్పొరేషన్ మచిలీపట్నం నగర పాలక సంస్థలో కొన్ని పెండింగ్ ఉండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ సత్వరమే పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరుకాని పక్షంలో, క్రింది స్థాయి అధికారులు సరైన సమాచారంతో హాజరుకావాలని సూచించారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లాలకు అందిన అర్జీల పరిష్కారానికి సంబంధించి ఆయా శాఖలు జిల్లా కలెక్టర్ వారి ఎండార్స్మెంటుతో పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. వివిధ శాఖల్లో కోర్టు కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

**మీకోసం అర్జీలలో:–** బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి పంచాయతీలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తూ 2020లో మరణించిన తన తండ్రి స్థానంలో కారుణ్య నియామక ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ ఈద రాజకుమార్ అర్జీ సమర్పించారు మొవ్వ మండలం కాజా శివారు రాచర్ల పాలెం నివాసి కటకం వెంకటేశ్వరావు చేనేత పింఛన్ మంజూరు చేయాల నిక్కృత్తివెన్ను చెందిన కేతినిడి వెంకట నాగ రవి కిషోర్ పూర్వం నుండి తన ఇంటికి గల దారిని, పంట బోదె ను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.గుడివాడ మండలం గంగాధరపురం గ్రామపంచాయతీ పరిధిలో మాటూరి శ్రీశిల్ప తమ భూమి నాలుగు ఎకరాల 20 సెంట్లు వ్యవసాయ భూమి 22a నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆర్డీవో కే స్వాతి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డిఎంహెచ్వో డాక్టర్ సర్మిష్ట,డ్వామాపీడీ ఎన్వి శివప్రసాద్ యాదవ్, డీఎస్ఓ వి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాలెంలో...

# స్కూల్ బస్సు బోల్తా

**విద్యార్థికి గాయాలు**



**బుచ్చిరెడ్డిపాలెం జనవరి06 సూర్య న్యూస్** మండల పరిధిలో నిమినగల్లు గ్రామంలో స్కూల్ బస్సు బోల్తా.స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకొని స్కూలుకు వస్తుండగా అదుపుతప్పి బోల్తా బస్సులో 25 మంది విద్యార్థులు. నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు.ఓ విద్యార్థికి తలకి గాయం అవడంతో ఆసుపత్రికి తరలింపు. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగకపోవడంతో..ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు.నెల్లూరు రూరల్ కోల్లపూడి సంఘం గ్రామంలో శ్రీ నికేతన్ స్కూల్ బస్సు గా గుర్తించిన పోలీసులు.

## ఘనంగా సంజీవ్ రెడ్డి

# జన్మదిన వేడుకలు



**లింగాల జనవరి06 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకుడు మరియు లింగాల మండల ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం పులివెందులలోని సంజీవరెడ్డి ఆయన నివాసంలో పలు టిడిపి నాయకులు కార్యకర్తలు, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం భారీ కేకును కట్ చేపించారు. పుట్టినరోజు సందర్భంగా లింగాల మండలం పరిధిలోని, లీలావతి చార్ట్ బుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో, మరియు లింగాలలోని దీనబంధు ఆశ్రమం, పులివెందుల పట్టణంలోని అందుల ఆశ్రమం లలో అల్పాహారము, బ్రెడ్, పండ్లను, దేవి రెడ్డి లక్ష్మీదేవి మరియు కార్యకర్తలు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో గురువి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శివ, తిరుపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, ప్రదీప్ రెడ్డి, గ0గిరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, మరియు, డి ,ఎస్ ఆర్, యువసేన నాయకులు మరి కొంతమంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందుల నియోజకవర్గం ఓటర్ల జాబితా

**పులివెందుల జనవరి 06 సూర్య న్యూస్:** కడప జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025లో భాగంగా ఇవాళ ఓటర్ జాబితా అధికారులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ నుంచి డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం పులివెందుల నియోజకవర్గంలో మొత్తం 2,29,8877, మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,11854, స్త్రీలు 1,18004, ట్రాంజెండర్లు 19 నట్టు తెలిపారు. అంతేగాక సర్వీస్ ఓటర్లు పురుషులు,354 స్త్రీలు 4 ఉన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు**

**స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కాకినాడ బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 49 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.





# వేలాది మందికి అన్న సమారాధన

**శ్రీ శ్రీ శ్రీ పైడమ్మ అమ్మవారి దర్శించుకున్న భక్తులు**

**దేవస్థానం నందు దాదాపు 20 వేల మందికి అన్న సమారాధన ...ఆర్ కౌంటర్లు ఏర్పాటు భారీగా వచ్చిన భక్తులు**

**పెడన జనవరి 06 సూర్య న్యూస్:** పెడన పట్నంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పైడమ్మ అమ్మవారి గ్రామ మహోత్సవాలు గత సంవత్సరం డిసెంబర్ 14 నుండి 24 వరకు 11 రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం నందు భారీ అన్న సమారాధన జనవరి 6 సోమవారం నాడు ఏర్పాటు చేశారు. స్థానిక భక్తులు,చుట్టుప్రక్కల గ్రామాల నుండి అమ్మవారి భక్తులు వేల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని సమారాధన లో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఉత్సవ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు కలిసి ఏర్పాట్లు ఘనంగా చేశారు. భక్తులకు సమారాధనలో ఎటువంటి తోపులాటలు జరగకుండా కారిడార్లు పెట్టి ఆరు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంట వరకు సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తిక్కి శెట్టి వీర వెంకట మోహన్ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని

# చర్యలు తీసుకుంటాం

:ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల జనవరి06 సూర్య న్యూస్:** పులివెందులలో పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణదేవరాయల నాటి కాలంలో నిర్మితమైన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటా



మని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయంలో శ్రీ రంగనాథ స్వామిని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే ఆలయ పరిసరాలను పరిశీలించి వివరాలను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటరమణ అని అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్సీరాంగోపాల్ రెడ్డికి ఈవో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఎంతో మహిమాన్వితమైనదని , చిన్నప్పటినుంచి ఆలయాన్ని చూస్తూనే ఉన్నానని ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ నిలిచిపోయిన అభివృద్ధి పనులను కొనసాగిస్తామని, నిలిచిపోయిన సదరు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ కార్యవర్గం తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. అనంతరం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై ఈవో వెంకటరమణతో చర్చించారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, గిరిధర శర్మలు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుప్తా మెడికల్ అధినేత మేడం దినేష్ కుమార్, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు,టిడిపి నాయకులు టైలర్ శివారెడ్డి, జర్నలిస్ట్ జయరాం రెడ్డి, తదితర నాయకులు వెంట ఉన్నారు.

### ఈ నెల 20 వ తేదీ నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు కుష్ఠు వ్యాధిపై

# ఇంటింటి సర్వే నిర్వహణ

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు జనవరి 06సూర్య న్యూస్ :** జిల్లాలో ఈ నెల 20 వ తేదీ నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు కుష్ఠు వ్యాధి పై ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్



బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కు సంబంధించి జిల్లా కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027 వ సంవత్సరం నాటికి కుష్ఠు వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.. ఇందులో భాగంగా 20.01.2025 నుండి 02.02.2025 వరకు కుష్ఠు వ్యాధి పై ఇంటింటి సర్వే చేస్తారన్నారు.. జిల్లా లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఇంటింటికీ తిరిగి పరీక్షలు చేయాలని, ప్రజలకు కుష్ఠువ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు..సంబంధిత శాఖల అధికారులు ఈ సర్వే పూర్తి స్థాయిలో జరిగేలా తగిన సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు..చర్మము మీద స్పర్శ లేని రాగి మరియు గోధుమ రంగు మచ్చలు, నరాల వాపు, కాళ్ళు చేతులు తిమ్మిర్లు తదితర లక్షణాలు ఉంటే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరీక్ష చేయించుకుని, %మీజు% మందులను ఉచితముగా పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.జిల్లా కుష్ఠు, ఎయిడ్స్ %డ% టీబీ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రాథమిక దశలో కుష్ఠు వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యం నివారించ వచ్చునని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ జి.మల్లికార్జున రెడ్డి, డి.పి.ఎం ఓ లు జి.విజయ ప్రకాష్, వై. సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.


### చేనేత ఉత్పత్తుల కొనుగోలు ద్వారా

# చేనేత రంగాన్ని ప్రోత్సహించండి

ఎమ్మిగనూరు చేనేత కోపరేటివ్ సొసైటీ సంచార వాహనాన్ని

ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు జనవరి 06 సూర్య న్యూస్:** చేనేత ఉత్పత్తుల కొనుగోలు ద్వారా చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు.సోమవారం సునయన





ఆడిటోరియం వద్ద చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు చేనేత కోపరేటివ్ సొసైటీ కి సంబంధించి చేనేత వస్త్రాలు కలిగిన సంచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వాహనంలో ఉన్న పట్టు చీరలు, ఇతర చేనేత ఉత్పత్తులను కలెక్టర్ తిలకించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రోత్సహించడం లో భాగంగా చేనేత ఉత్పత్తులను విక్రయించే సంచార వాహనాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. అధికారులు, ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..ఈ సంచార వాహనం చేనేత వస్త్రాలను విక్రయిస్తూ పలు ప్రాంతాల్లో పర్యటించవచ్చునని కలెక్టర్ తెలిపారు.చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు సంచార వాహనాన్ని సునయన ఆడిటోరియం వద్ద కొద్దిసేపు ఉంచడం జరిగిందన్నారు..కలెక్టర్ గారు అందించిన స్ఫూర్తితో మూడు గంటల్లో Rs. 41, 236/- చేనేత ఉత్పత్తుల్ని విక్రయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజా రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రేసులో చిన్నహేట శేషగిరి ...?

**చిన్నహేట శేషగిరి కి పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు...నియోజకవర్గ దళిత సీనియర్ నేతల మద్దతు ...తెదేపాలో పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి**

**ఎన్నికల పరిశీలకునిగా వ్యూహకర్తగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి**

**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి 06 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ నే నమ్ముకుని.... పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ...క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఉంటూ....పార్టీ అధినాయకత్వం నిర్ణయాలను శిరసావహిస్తూ పార్టీని ప్రాణంగా భావించిన దళిత నేత చిన్న హ్యేటి శేషగిరి ఆలూరు మార్కెట్ యార్డ్ రేసులో ఉన్నారు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న నాయకులు.... కార్యకర్తలకు న్యాయం చేయడం కోసం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూటమి ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ విడత నామినేటెడ్ పోస్టుల ను భర్తీ చేయనున్నట్లు, ఆయా జిల్లాలలో సామాజిక వర్గాల వారిగా పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించడంతో ఆలూరు నియోజకవర్గం లో మరోసారి రాజకీయ అలజడి మొదలైంది. ఈ క్రమంలోనే కర్నూలు జిల్లా ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో అందరి చూపు ఒకసారిగా హొళగుంద మండలం పై నిలిచింది. ఇప్పటివరకు ఒకసారి కూడా హొలగుంద మండలానికి పదవిదక్కని రైతులకు ఎంతో అవసరమైన ఈ పదవి కోసం నియోజకవర్గ రాజకీయాలలో తనదైన శైలితో ప్రత్యేకమైన ముద్రను వేసి సమకాలీన రాజకీయాలలో అపార అనుభవం కలిగిన నేతగా మాదిగ సామాజిక వర్గానికి చెంది దళిత నాయకులలో సీనియర్ గా గుర్తింపు పొందిన విద్యావంతుడు చిన్నహేట శేషగిరి ఈ పదవికి అన్ని విధాల అర్హతలు కలిగిన నేతగా నాయకులు ప్రజలు భావిస్తున్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలతో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శిగా విద్యార్థుల సమస్యలపై యూనివర్సిటీ స్థాయిలో పోరాటాలు చేసి....విద్యార్థి దశ ముగిసిన తరువాత.... సేవ అనే స్వచ్ఛంద సంస్థలో చేరి.... సమాజంలో నిరక్షరాస్యత రూపుమాపడం కోసం..... సామాజిక రుగ్మత అయిన జోగిని వ్యవస్థ పై పోరాటం చేసి..... నియోజకవర్గంలో ప్రజలతో మమేకమయ్యారు. శబరి అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి వృద్ధాప్యంలో ఆధారం కోసం ఎదురు చూసే వారికి అండగా నిలిచేలా ఆశ్రమం ఏర్పాటుకు కృషి చేసి అనుభవం కలిగిన వ్యక్తిగా చిన్నహ్యేట శేషగిరి మండల ప్రజలకు సుపరిచితుడు. ఎమ్మార్పీఎస్ తాలూకా స్థాయి అధ్యక్షునిగా పనిచేస్తూ ఖచ్చితమైన మాట తత్వంతో ప్రజాపక్షంగా నిలుస్తూ దళిత లకు న్యాయం జరిగేలా పనిచేసే దళిత వర్గాలలో మంచిపట్టున్న సీనియర్ నేతగా గుర్తింపు పొందారు. అనంతరం ప్రజాసేవపై మక్కువతో తెలుగుదేశం పార్టీపై అభిమా



నంతో 1999వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీలో క్రియాశీలక సభ్యునిగా చేరి మండలంలో పార్టీ అభివృద్ధి కోసం అదేవిధంగా తాలూకా స్థాయిలో సమన్వయ కమిటీ సభ్యులుగా పార్టీ నేతలను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం చురుకుగా పనిచేసే నియోజకవర్గ ఇన్చార్జ్ ల అభినందనలు పొందారు. మంత్రాలయం బనగానపల్లె నియోజకవర్గాలలో పార్టీ పరిశీలకునిగా అధినాయకత్వం అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించి జిల్లా నేతల మెప్పు పొంది తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వాయిస్ గా నిలిచి 2014, 2019 మరియు 2024 సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అధిష్ఠానం ఆదేశానుసారం విశేషంగా కృషి చేసిన నియోజకవర్గస్థాయి నేతగా ఉన్నటువంటి చిన్న హేట శేషగిరి ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఎంపికైతే రైతులకు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నియోజకవర్గ నాయకులు విశ్వసిస్తున్నారు. ప్రత్యేకించి ఆలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో ఖచ్చితమైన మాట తత్వం, పరిపాలనా దక్షత, అభివృద్ధిపై ఆలోచన, రైతుల మేలుకోరే మనస్తత్వం కలిగిన వ్యక్తి మార్కెట్ యార్డు చైర్మన్ అయితే బాగుంటుందని నియోజకవర్గంలోని సీనియర్ దళిత నేతలు భావిస్తూ చిన్నహేట శేష గిరికి మద్దతు తెలుపుతూ ప్రతిపాదిస్తున్నారు. అంతేకాకుండా వైసిపి ఎమ్మెల్యే గెలిచిన ఈ నియోజకవర్గం లో నియోజకవర్గ పరిస్థితులపై అవగాహన కలిగి బలమైన వాయిస్ కలిగిన చిన్నహేట శేషగిరి ని మార్కెట్ యార్డ్ చైర్మన్గా నామినేటెడ్ పదవిలో నియమిస్తే ప్రతిపక్ష వైసిపి ఎమ్మెల్యేకు బలంగా కౌంటర్ ఇచ్చే మరో నాయకుడిని అధికారంతో నిలిపినట్లు అవుతుందని వ్యాఖ్యానిస్తున్నారు. కూటమిలో.... కూటములు ఉన్న ఆలూరు నియోజకవర్గం రాజకీయాలలో గ్రూపులను పక్కనపెట్టి..... చిన్నహేట శేషగిరి ని ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమించి ఇటు రైతుల అభివృద్ధి కోసం.... అటు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసేలా అవకాశం కల్పించాలని..... తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు అధిష్టానాన్ని కోరుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శేషగిరి అభ్యర్థిత్వాన్ని పరిశీలనకు ఆదేశించినట్లు తెలుస్తుంది.

### ఎరువు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# వ్యవసాయ అధికారులు

**సి.బెళగల్ జనవరి 06 సూర్య న్యూస్ :** మండలంలోని సి బెళగల్, పోలకల్,ఎరువు దుకాణాలను మండల వ్యవసాయ అధికారి మరియు డిఆర్సి ఏడిఏ, ఎస్. వెంకటేశ్వర్లు సార్ గారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏడిఏ గారు మాట్లాడుతూ దుకాణాలయందు ఉన్న స్టాక్స్ ని, రిజిస్టర్ పరిశీలించడం జరిగినది. ఎరువు దుకాణదారులు రైతులకు ఈ పాస్ యంత్రం ద్వారా రైతులకు ఆధార్ నంబరు వేలిముద్రలు వేయించుకొని తప్పనిసరిగా ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా రైతులకు బిల్లులు, రసీదులు ఇవ్వాలని తెలియజేశారు. స్టాక్ బోర్డ్ మరియు స్టాక్ నిల్వలను వ్యవసాయ అధికారులు పరిశీలించి, అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితో పాటు డిఆర్సి ఏవో శశిధర్ రెడ్డి మరియు మల్లేష్ కుమార్ గారు సిబ్బంది డీలర్లు పాల్గొన్నారు.





# విలేఖర్లా...ఇసుకాసురులా...!

### జర్నలిజం మునుగులో దోపిడీ

**ఇసుక ర్యాంపుల్లో "ప్రముఖులు" ప్రసన్నం చేసేందుకు " ఆవు" నజరానా...బాధ్యతారాహిత్యం...డబ్బే పరమావధి..!**

**బూర్గంపాడు జనవరి 06 సూర్య న్యూస్ :** జర్నలిజం అనే పవిత్రమైన వృత్తిని మంటగలిపే పనిలో విలేఖర్లు తలమునకలయ్యారు. ఈ విలేఖరి అనే వైట్ కాలర్ ముసుగులో కిన్నెరసాని నది గర్భానికే తూట్లు పొడుస్తున్నారు కొందరు ప్రబుద్ధులు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లుంది వీరి పరిస్థితి. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమైన జర్నలిజం అనే వృత్తికు మచ్చ తెచ్చేలా కొంతమంది విలేఖర్లే "ఇసుకాసురులు"గా మారుతారని ఎవ్వరూ ఊహించని పరిణామం బూర్గంపాడు మండలంలో చోటు చేసుకుంది. పైసామే పరమాత్మ అని... డబ్బే పరమావధిగా నడుస్తోంది ట్రెండ్ అనుకున్నారో ఏంటో పాపం ఈ విలేఖర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు... పేదలకు భారం కాకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సొసైటీలు ఏర్పాటుచేసింది. దీంతో ఇసుక లభ్యమయ్యే చోట సొసైటీ సభ్యులకు ఆర్థిక పరంగా న్యాయం చేస్తూ... ఇటు పేదలకు తక్కువ ధరలకే ఇసుకను అందిస్తూ సమ న్యాయం చేస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. కానీ అందుకు భిన్నంగా "కంచె చేను మేస్తోంది" - "ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా కనిపెట్టలేడు" అనే నానుడి ఈ విలేఖర్లు కిన్నెరసాని వాగు గర్భాన్నే భక్షకులుగా రూపాంతరం చెందారంటే అతిశయోక్తి కాదేమో కాబోలు. అదేంటో ఒక్కసారి వివరాల్లోకి వెళితే కానీ అర్థమయ్యే పరిస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక నియోజకవర్గం, బూర్గంపాడు మండలం కిన్నెరసాని వాగు, గోదావరి కలిసే సంఘమం వద్ద ఇసుక పుష్కలంగా లభిస్తుందని యావత్ రాష్ట్ర ప్రజానీకానికి తెలిసిన విషయమే. కాని బూర్గంపాడు మండలాల్లో కొందరు విలేఖరులు కిన్నెరసాని వాగులోకి జేసిబి ని దింపి టిప్పర్ల ద్వారా ఇసుకను గ్రామ శివారులో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకొని దీకటి మాటున ఇసుక దందాను నడిపిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ ఇసుక ర్యాంపులమీద విలేఖరులే ఎన్నోమార్లు తమ తమ పత్రికల్లో పెద్ద పెద్ద శీర్షికలతో వార్తల పరంపరను కొనసాగించారు. పత్రికల్లో ఇసుక గురించి వార్తలు ప్రచురితమైనప్పుడల్లా తూ..తు మంత్రంగా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం పరిపాటిగా మారింది. టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు పట్టుకొని వాటికి జరిమానా విధించి వదిలేయడం నిర్వహణమైన నామమాత్రపు చర్యగా భావించారు ఆ విలేఖర్లు. ఇదేదో బాగుందనుకున్నారో ఏంటో ఏకంగా తామే ఈ ఇసుక దందాను నడిపితే పోలే... రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావచ్చని రంగంలో దిగారో ఏమో... బూర్గంపాడు మండల పరిధిలోని సోంపల్లి, బుద్ధగూడెం, పినపాక పట్టీనగర్, ఉప్పుసాక గ్రామాల్లో కొందరు విలేకరులే ఇసుక స్టాక్ పాయింట్లు అనధికారికంగా నడిపిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే





ఈ గ్రామాల్లో స్టాక్ పాయింట్లుగా పెట్టుకొని రాత్రి 10నుంచి తెల్లవారు జాముకు 5 గంటల వరకు ఇసుక టిప్పర్లు ,లారీలు, ట్రాక్టర్లు, ట్రాలీలు వందల్లో చక్కర్లు కొడుతుంటాయి.

**నిఘా (విలేఖర్ల) నేత్ర ప్రమేయమే వారికి అండదండ:-** సమాజంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించే వ్యవస్థ... ప్రభుత్వ కార్యకలాపాల్లో జరిగే అవకతవకలకు నిఘా నేత్రంగా నిలిచే జర్నలిస్టులే చీకటి వ్యవహారాలకు, అక్రమ దందాలకు తెరలేపి నిలవడం సిగ్గుచేటు. వీరి కక్కుర్తికి ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే వారికి ధైర్యం... అక్కు స్థైర్యం చోటు చేసుకుంటుందనడంలో సందేహం లేదనిపిస్తోంది. ఇందుకు తార్కాణంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే ఇద్దరు సిబ్బంది ఇసుక ర్యాంపుల నిర్వాహణలో పాలు పంచుకోవడం, భాగస్వామ్యం వ్యవహరించడమేనని తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఈ ప్రబుద్ధుల అక్రమ దందాలకు అండగా నిలవడం... వారికి సరైన సమయంలో సమాచారాన్ని అందజేసి సేఫ్ జోన్ లో పని కానివ్వడం... తద్వారా వచ్చే ఆదాయం పంచుకోవడంతో వారు రాత్రికి రాత్రే కోటీశ్వరులయ్యే అవకాశముందని పలువురు నాయకులు పెదవి విరుస్తున్నారు. నిఘా పెట్టాల్సిన వారే నిలువు దోపిడీకి దిగితే పరిస్థితి ఎంత దారుణంగా తయారవుతుందోనని పలువురు మేధావులు ఆలోచనలో పడ్డారు. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే బుద్ధగూడెంలో ఇసుక స్టాక్ పాయింట్ తో పాటు సోంపల్లి, పినపాక పట్టీనగర్, ఉప్పుసాకలో సజావుగా సాగేందుకు అక్కడ ఉన్న పెద్ద తలకాయలను ప్రసన్నం చేసేందుకు వారికి ఒక ఆవును బహుమతిగా ఇవ్వడం గమనార్హం. ఈ ఆవును ఆరగించి తమ దోబూచులాటకు అడ్డూరాకుండా లైన్ క్లియర్ చేసేందుకు ఎర వేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఇలా ప్రతి ఒక్కరూ డబ్బే పరమావధిగా పనిచేయడం.... సమాజంలో మంచి, చెడుకు తేడా లేకుండా చేయడం ఎంత వరకు సబబో పాఠకులకే వదిలేద్దాం.

**చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తోన్న అధికారులు :** అనధికారికంగా అక్రమ ఇసుక ర్యాపులను ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నాయని తెలిసినా ఏమీ చేయలేని అధికారులు తమను ఏం చేస్తారనే ధీమాతో విలేఖరులు, ప్రభుత్వ ఉద్యోగ సిబ్బంది, ఒకరిద్దరు రాజకీయ నాయకులు కలిసి సిండికేట్ గా మారి ఇసుక స్టాక్ పాయింట్లు నడుపుతున్నారు. అయితే ఈ స్టాక్ పాయింట్లకు, ర్యాంపు లకుగాను ఎలాంటి అనుమతులు లేకపోవడం గమనార్హం. వీటి వద్ద ఎలాంటి బిల్లులు కానీ, వే బిల్లులు ఉండవు... అయినా వారు చాకచక్యంగా తమ పనులు చకచక జరుపుకున్నారంటే అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు నిదర్శనమే పాల్వంచ మండల పరిధిలోని చెక్ పోస్టు నుంచి జిల్లా దాటి ఇతర జిల్లాలకు, వేరే ప్రాంతాలకు ఇసుక యథేచ్ఛగా చేరుతోంది. అక్కడ చెక్ పోస్టులు, ఇతర ఎక్కడ అధికారులు చూడటంలేదా అని పలువురు విమర్శిస్తున్నారు. అయితే ఇదంతా ఒక దందాగా నడుస్తోందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా వ్యవహరిస్తున్నారని... భూగర్భ జలాలు అడుగంటితే మానేంటి... వాతావరణం చెల్లాచెదురైతే మాకేంటి అనే విధంగా సంబంధిత శాఖల అధికారులు వ్యవహరించడం విశేషం. భూగర్భ గనులశాఖ, అటు రెవెన్యూ శాఖ, పోలీసు శాఖలు ఏం చేస్తున్నాయంటూ ప్రజల నుంచి మండిపాటు తప్పడంలేదు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలు మరో ఎపిసోడ్లో ఆ ప్రబుద్ధులు ఎవరు... వారు ఏ సంస్థకు, ఏ కార్యాలయం, ఏ పార్టీకి చెందిన వారో చర్చించుకుందాం... దొంగలు దొంగలు... ఊర్లు పంచుకున్నట్లు... ఒకప్పుడు దొంగతనాలు, దోపిడీలు, దౌర్జన్యాలు అధికంగా జరిగేవి... ఇందుకు ప్రజానీకం బిక్కుబిక్కుమంటూ ఆ మూడా దొంగలను ఊర్లు పంచుకునే వారు... ఈ మేరకు వారు అంచనాలకు మించి తమ దొంగతనంలో సఫలీకృతులయ్యేవారు. ఇలానే ఇక్కడ జరుగుతోందని చెప్పవచ్చు పేదోళ్లకు తక్కువ రేటుకే ఇసుక అందించాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యం నీరుగారిపోతుంది. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని చెప్పవచ్చు. అయితే ఈ ప్రముఖ పత్రిక విలేఖర్లు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు సిబ్బందితోపాటు ఒకరిద్దరు రాజకీయ నాయకులు కలిసి బూర్గంపాడు మండల పరిధిలోని సోంపల్లి, బుద్ధగూడెం, పినపాక పట్టీనగర్, ఉప్పుసాకలో నాలుగు ఇసుక స్టాక్ పాయింట్లు మెయింటెన్ చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఇసుక ర్యాంపు నడుపుతూ... ఆరు వందల టిప్పర్లు.. మూడు వేల ట్రక్కుల ఇసుకను యథేచ్ఛగా తరలిస్తూ... "పుష్ప" సినిమాను మరిపించడం కొసమెరుపు..

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## దొంగ పెన్షన్ల పై వేటుకు రంగం సిద్ధం



**పులివెందుల జనవరి 06 సూర్య న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఉన్న నకిలీ పెన్షన్ల పై అధికారులు దృష్టి పెట్టారు. వికలాంగుల వృద్ధాప్య తదితరుల పెన్షన్ లబ్ధిదారులలో అనర్హుల ను గుర్తించి చర్యలు తీసుకోనున్నారు. కడప జిల్లాలో లక్షల మంది పెన్షన్ పొందుతున్నారు వాటిలో చాలావరకు బోకస్ పెన్షన్లు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో నేటి నుంచి వాటి లెక్కలను పెద్ద ఆసుపత్రి డాక్టర్ల బృందం ఇళ్లకే వచ్చి మరి లబ్ధి దారులను టెస్ట్ నిర్ధారించనున్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాయలసీమ డివిజనల్
# జనరల్ సెక్రటరీగా రాజారెడ్డి



**గోరంట్ల జనవరి 06 సూర్య న్యూస్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాయలసీమ డివిజనల్ జనరల్ సెక్రటరీగా శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ రాజా రెడ్డి ని నియమించినట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాజారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేస్తానని తెలిపారు. ఏ సమస్యలు వున్న తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

## హిందూ స్మశాన వాటిక
# వైకుంఠ రథం పరిష్కారం

**నంద్యాల టౌన్ జనవరి 06 సూర్య న్యూస్ :** నంద్యాల బస్టాండ్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి పక్కన హిందూ స్మశాన వాటికకు వైకుంఠం వెళ్లేందుకు ఈరోజు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు చిన్మయ మిషన్ స్కూల్ నందు సమావేశం జరిగినది. నంద్యాల న్యాయ వాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రావినూతల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బైటి పేటకు చెందిన దాదాపు 200 మంది పాల్గొన్నారు. సమస్యలను ప్రశాంత వాతావరణంలో విన్నవించుకొని సామరస్యంగా పరిష్కరించడమైనది. ఎన్నో సంవత్సరాలుగా స్మశానమునకు వైకుంఠ రథం ద్వార వెళ్లడానికి మార్గంలో ఆటోలు, సైకిళ్లు, మంచాలు, బాత్రూంలు, వంట సామాన్లు, మొదలగు అడ్డంకుల వలన ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ఈ సమస్య న్యాయస్థానం వరకు వెళ్ళినది. సమస్యను పరిష్కరించడానికి ప్రశాంత వాతావరణం లో వైకుంఠ రథం పోవడానికి కావలసిన 18 అడుగుల రోడ్డు నందు ఎటువంటి ఆటంకములు, అడ్డంకులు లేకుండా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అడ్డంకులు లేకుండా చేస్తామని ఈ మాటకు మేము కట్టుబడి ఉంటామని ఇందుకు సహకరిస్తామని ఇది అమలు జరిపే బాధ్యత మేము వహిస్తామని బైటి పేట ప్రజలు స్వచ్ఛందంగా తెలిపి సమస్యను పరిష్కరించుకున్నారు. ఈ సమావేశంలో చిన్నయ్య స్కూల్ అధ్యక్షులు శ్రీ కసెట్టి కృష్ణమూర్తి గారు , కె . శ్రీనివాసరావు, కే వెంకటేష్ బాబు, మేడ రామ రాజశేఖర్, ఎల్ఐసి రామచంద్ర మూర్తి, శేగు నాగేశ్వరరావు, బాబురావు, మారం శేషయ్య, బొగ్గరపు ఆంజనేయులు, లక్ష్మీ నరసింహ మరియు బైటి పేట వాస్తవ్యులు జి మద్దయ్య,, ఎన్ బీముడు, ఎన్ ఏ సుబు, జి జానీ, పి నరసింహ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు ఎస్సై ఆర్ సురేష్ మరియు సిబ్బంది హాజరై సమావేశాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ఇందుకు సహకరించిన మీడియా ప్రతినిధులకు, పోలీస్ సిబ్బందికి, అన్ని కుల సంఘాలకు,తదితరులకు శ్రీ రావినూతల దుర్గాప్రసాద్ అభినందనలు తెలియజేశారు.





## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...
# క్రికెట్ పోటీలు ప్రారంభం

**జగ్గయ్యపేట జనవరి 06 సూర్య న్యూస్ :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్ మరియు ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యువజనమైత్రికి బాటలు అనే నినాదంతో నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల్లో భాగంగా సోమవారం క్రికెట్ పోటీలను జగ్గయ్యపేట ఎస్సై 2 బి ఈ వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా గ్రామస్థాయి ఆటల పోటీలు నిర్వహించటం అభినందదాయకమని, ఈ ఆటల వలన యువత కోడిపందాలు, జూదం, పేకాట వంటి వాటి వైపుకు వెళ్లకుండా ఈ క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన గ్రామములోని ప్రజలందరూ ఐక్యంగా ఉండటానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, కాకనబోయిన లింగారావు, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, కోటా కృష్ణ, కోటా రవికుమార్, చల్ల శ్రీనివాసరావు, ఎస్ రామనాదం, కాకనబోయిన వెంకటేశ్వరరావు, జె వెంకటరావు, షేక్ మేరా సాహెబ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పెద్ద ఎత్తున బుసక త్రవ్వకాలు పట్టించుకోని అధికారులు..!

**అనుమతి ఉన్నదో లేదో తెలియదు గాని ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే ఖాళీ స్థలం మెరక..మేక వారి పాలెం పరిసర ప్రాంతాలలో ఈ ఘటన**

**కృష్ణా బ్యూరో జనవరి 06సూర్య న్యూస్ :** పేదవాడు గుప్పెడు ఇసుక తీసుకు వెళుతున్న ఎడ్లబండ్లతో ఇసుక బుసక తరలిస్తున్న అధికార యంత్రాంగం ఆగమేఘాల మీద త్రవ్వకాలను నిలిపివేసి త్రవ్వకాలకు బాధ్యులపై చర్య తీసుకోవటం జరుగుతుంది ఇది ఎక్కడో అక్కడ కాదు అన్ని ప్రాంతాలలో మనం చూస్తున్న విషయమే కానీ అందుకు భిన్నంగా మచిలీపట్నం మండలం మేకవానిపాలెం పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఇసుక బుసక టిప్పర్ల సహాయముతో ఇతర ప్రాంతాల నుండి తరలించి అక్కడ ఉన్న ఖాళీ స్థలాన్ని పూడుస్తున్నారు. కానీ ఒకచోట నుండి మరోచోట కు ఇసుకను బుసకను తరలిస్తున్నప్పుడు అధికారుల అనుమతులు తప్పనిసరి. ఖాళీ స్థలం మెరక చేసేటప్పుడు ల్యాండ్ కన్వర్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. కానీ అనుమతులు ఎవరు ఇచ్చా రో కానీ పెద్ద ఎత్తున టిప్పర్ల సహాయముతో బుసక మట్టిని తరలిస్తున్నారు. తరలించిన బుసకను అదే ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలాన్ని చేయడం జరుగుతుంది. ఇది గత కొన్ని రోజుల నుండి ఒక ప్రక్కన త్రవ్వకాలు చేపట్టి టిప్పర్ల సహాయముతో తరలించి ఖాళీ స్థలాన్ని మెరక చేస్తుంటే అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఆ ప్రాంతాన్ని సందర్శించి జరుగుతున్న మట్టి త్రవ్వకాలను నిలుపుదల చేయించి ల్యాండ్ కన్వర్షన్ లేకుండా ఖాళీ స్థలాన్ని మెరక చేసే వారిపై చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.







## మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ఆలూరు జనవరి 06 సూర్య న్యూస్ :** మండలంలోని కురుకుంద గ్రామం లో ఆలూరు మల్లయ్య అనే రైతు తనకున్న రెండు ఏకరాల పొలంతో పాటు మరో నాలుగు ఏకరాల పొలం ను కౌవులకు చేసుకున్నాడు దాదాపు 8 లక్షల రూపాయలు అప్పుచేసి మీరప పంట సాగుచేశాడు కాని పంట చేతికోచే సమయానికి వర్షాలు అధికంగా రావడం చేత మరోవైపు నల్లి, నాసిరకం పురుగు మందులు ఇలా అన్నిరకాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నామని మిరపకాయ తెల్లగా కలర్ వచ్చిందని మిరపకాయలను మార్కెట్ యార్డ్ కు తీసుకొనిపోతే వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని కావున తమను ప్రభుత్వం ఆడుకోవాలని రైతు ఆలూరు మల్లయ్య ప్రభుత్వని కోరారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పోరాట ఫలితమే
# మధ్యాహ్న భోజనపథకం

**హిందూపురం జనవరి 06సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ల లో మధ్యాహ్న భోజనపథకం ప్రారంభిచటం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పోరాట ఫలితమే అని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనాన్ని ప్రారంభించాలని దశలవారీగా పోరాటాలు నిర్వహించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాలుగవ తేదీ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. సోమవారం మధ్యాహ్నం భోజనాన్ని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోనే భోజనాన్ని వండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు రాబోవు రోజుల్లో కూడా ఇదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పురం పట్టణ నాయకులు ఆఫ్రిద్, భగత్ ఇంతియాజ్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో చిరుత హల్ చల్

**పాతాళ గంగ మెట్ల మార్గంలో సంచారం..సీసీ కెమెరాల్లో రికార్డు**

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి06 సూర్య న్యూస్** శ్రీశైలంలో మరోసారి చిరుతపులి సంచారం కలకలం రేపింది. శ్రీశైలంలోని పాతాళ గంగమెట్ల మార్గంలో పూజారి సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి అర్ధరాత్రి చిరుత పులి ప్రవేశించింది. ఈ చిరుత పులి దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ఈ దృశ్యాలను ఉదయం చూసి వారు షాక్ గురయ్యారు. కొన్ని నెలలుగా శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో నిత్యం చిరుత పులి సంచారం కలకలం రేపుతోంది. అటవీశాఖ, దేవస్థానం అధికారులు చిరుపులి తిరుగుతున్న ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు.




## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేసిన
# ఎస్ఎఫ్ఐ నాయకులు

**హిందూపురం జనవరి 06 సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షిమండల కేంద్రం లోని జూనియర్ కళాశాల లో సోమవారం మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరును ఎస్ ఫ్ ఐ నాయకులు పరిశీలించి, విద్యార్థుల కు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నందీష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనాన్ని ప్రారంభించాలని దశలవారీగా పోరాటాలు నిర్వహించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాలుగవ తేదీ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. మధ్యాహ్నం భోజనాన్ని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోనే భోజనాన్ని వండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు రాబోవు రోజుల్లో కూడా ఇదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ లేపాక్షి మండల కార్యదర్శి నందీష్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నరేంద్ర, అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాలను...
# విజయవంతం చేయండి

**- మట్టా రాధాకృష్ణ మూర్తి**

**కృష్ణా బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్ :** సహాయ ఫౌండేషన్ అధ్వర్యంలో కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జిల్లాస్థాయి సంక్రాంతి సంబరాలు – 2025 ను విజయవంతం చేయండి ఈ నెల 11,12,తేదీలలో పెడన దేవాంగ కళ్యాణ మండపం, 13 తేదీలో పెడన మార్కెట్ యార్డ్ నందు సహాయ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రముఖ ప్రజాసేవకులు గాజుల సాంబయ్య నాయుడు సహకారంతో నిర్వహించనున్న సహాయ సంక్రాంతి సంబరాలు – 2025 ను పోస్టర్ ను సహాయ బృందం విడుదల చేసింది. కృష్ణాజిల్లా వ్యాప్తంగా డాన్స్, పాటలు, ముగ్గులు, మెహందీ, గాలిపటాలు, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహిస్తున్నట్టు సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా తెలిపారు. జనవరి 10 తారీఖు లోపు పోటీలో పాల్గొనే వారు తమ పేర్లను పాంప్లేట్ లపై ఉన్న 9248807494, 86882 35377, 91 215 191 95 ఫోన్ నంబర్ లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సహాయ ఫౌండేషన్ సభ్యులు రౌతుల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా, రౌతుల ప్రసాద్, మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు కుర్షీద్ బేగం, దుర్గ, చందన లావణ్య, శయన అరుణ,తదితరులు పాల్గొన్నారు.




# తల్లికి వందనం పథకం ఈ విద్యా సంవత్సరం బేషరతుగా అమలుచేయాలి

**కర్నూలు జిల్లా ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్...వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కటికె గౌతమ్**

**కర్నూలు జనవరి 06సూర్య న్యూస్ :** నగరంలోని బిర్లా కాంపౌండ్ లో నిర్వహించిన పత్రికావిలకరుల సమావేశంలో కర్నూలుజిల్లా ఐక్యవిద్యార్థి సంఘాలు రాష్ట్రంలో నెలకొన్న విద్యార్థి సమస్యలపై ఉద్యమానికి శ్రీకారం చుడుతూ సమావేశానికి హాజరయ్యారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటికె గౌతమ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఆటకెక్కించి పూర్తిగా మధ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత కూటమిప్రభుత్వానిదే అని వాపోయారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మ్యానిఫెస్టోలోని ఏ ఒక్క పథకం ఇంతవరకు అమలు చేయకపోగా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందే కాక చివరకు భావిభారత పౌరులైన విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు ఇచ్చిన తల్లికి వందనం హామీని విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్నా అమలుచేయలేకపోవడం హేయమైన చర్య అని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3580 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని,కూటమిప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం 77 జీవో ని రద్దు చేయాలని అన్నారు,అలాగే ప్రతీ సంవత్సరం జనవరి మొదటి వారంలోగా ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ ఎక్కడా అని ప్రభుత్వాన్నీ కటికె గౌతమ్ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అమలు చేసిన జీవో నంబర్ 85ను కొనసాగించి ఇంగ్లీష్ మీడియం విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు ఇంగ్లీష్ మీడియం విద్య అందాలని ,తల్లికి వందనం పథకం ఈ విద్యాసంవత్సరం లోనే ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలుపరచాలని ప్రభుత్వానికి ఐక్య విద్యార్థి సంఘాల తరపున డిమాండ్ ను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు రామకృష్ణ,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా కార్యదర్శి ధోని బాలరాజు,నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు శ్రీకాంత్ రెడ్డి ,కోట్ల మధు కుమార్,తిరుమలేష్ తది తరులు పాల్గొన్నారు.



## అన్యాయంగా ఆక్రమించి గోడ కట్టిన వారిపై

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన న్యాయవాది జై భీమ్ శ్రీనివాస్**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్** కంచికచర్ల గ్రామంలోని సర్వే నెంబరు 539-1లో ఎకరం 4.52 సెంట్లు ప్రభుత్వ భూమి ప్రభుత్వం వారు స్మశానం కోసం



కేటాయించినారు,కంచికచర్ల స్థానిక దళితులు అనగా మాల సామాజిక వర్గానికి చెందినవారు మరియు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు దాదాపు 100 సంవత్సరాలు పూర్వం నుండి ఈ స్మశానాన్ని దళిత కుటుంబాల్లో చనిపోయిన వారి కోసం మరియు వారి పార్థివ దేహాలను అక్కడ మట్టిలో ఖననం చేస్తూ ఉన్నారు కానీ కపిల్ హోం అనే రియల్ ఎస్టేట్ సంస్థ స్మశాన పక్కనే ఉన్న (తూర్పు వైపున ఉన్న ) కపిల హోమ అనే పేరుతో పెద్ద వెంచర్ వేసి రియల్ ఎస్టేట్ పేరుతో దళితులకు సంబంధించిన స్మశానాన్ని దాదాపు ఒక ఎకరం అన్యాయంగా ఆక్రమించుకొని పెద్ద గోడ కట్టినారు.కానీ కొన్ని సంవత్సరాలు కంచికచర్ల గ్రామంలో దళిత కుటుంబాలలో చనిపోయిన వారిని ఈ స్మశాన ఖననం చేయడానికి , అక్కడ వారికి తగినంత స్థలము లేకుండా చాలా ఇబ్బందులు పడుతూ ఉన్నారు. ఇట్టి పరిస్థితులలో రియల్ ఎస్టేట్ పేరుతో దళితులకు సంబంధించిన స్థలాన్ని అన్యాయంగా ,కపిల్ హోం అనే పేరుతో ఆక్రమించుకున్నారు కావున ప్రభుత్వం వారు ఇచ్చిన మరియు దళితులకు సంబంధించిన స్మశానాన్ని అన్యాయంగా అన్యాక్రాంతం చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ మరియు దళిత కుటుంబాలలో చనిపోయిన భౌతిక దేహాలకు కేటాయించిన స్మశానంలో కట్టిన గోడను కూల్చివేసి ఆ స్థలాన్ని తిరిగి దళిత కుటుంబాల్లో చనిపోయిన వారిని ఖననం చేయడానికి ఇవ్వవలసిందిగా ప్రముఖ న్యాయవాది జై భీమ్ శ్రీనివాస్ సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రం అందజేసినట్లు పాత్రికేయులకు తెలియజేశారు.

## అంగాన్ వాడీల 32 ఆవిర్బావ దినోత్సవం సంధర్బంగా

# జెండా అవిష్కరణ



**చిలమత్తూరు జనవరి 06 సూర్యన్యూస్ :** మండలంలో 32 ఆవిర్భావ దినోత్సవం జరుపు కోవడంజరిగింది అదేవిధంగా హిందూపురం ప్రాజెక్ట్ కార్యదర్శి ఎల్ శోభారాణి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల తక్షణమే తీర్చాలని అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పించాలని మట్టి ఖర్చులకు 20000 ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని వివిధ యాప్లన్ని రద్దుచేసి ఒకే యాప్ గా మార్చాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందూపురం పాజెక్ట్ కార్యదర్శి శోభ రాణి, అంగన్వాడీ తదితరులు పాల్గొన్నారు.

## మదీనా వాచ్ అధినేత కి డాక్టరేట్ బహుకరణ

**నెల్లూరు జనవరి 06 సూర్య న్యూస్** మదీనా వాచ్ అండ్ టైం ల్యాండ్ చైర్మన్ కు అమెరికా విశ్వావిద్యాలయ, అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ సహకారంతో




సామజిక సేవలో భాగంగా మదీనా వాచ్ చైర్మన్ డాక్టర్ లఎల్ ఎన్, షైక్ ఇంటియాజ్, అందుకున్నారు. ఈ సందర్బంగా సోమవారం అయన పత్రిక విలేయకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ శాసనసభ స్పీకరు గౌరవ డాక్టరేట్ తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే విద్యకు సంబంధించి విద్యుత్ కి సంబంధించి కరోనా టైం లో అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను తన గుర్తించే గౌరవ డాక్టరేట్ ఇవ్వడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని తెలిపారు నెల్లూరు జిల్లా వాసిగా తనకు ఈ అరుదైన గౌరవం దక్కడం జిల్లాకే గర్వకారణం అన్నారు అలాగే పేద విద్యార్థులకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు హ్యూమన్ రైస్ తరపున కూడా తన కృషి చేస్తానని అన్నారు. ప్రజలు ఇంతటి ఆధార అభిమానం చూపించడం సంతోషంగా ఉందన్నారు.

## జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించిన

# జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల జనవరి 06 సూర్య న్యూస్** కుష్టి వ్యాధి నిర్ధారణ కోసం ఈనెల 20వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్




జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ లో భాగంగా కుష్టి వ్యాధి నిర్మూలన గోడ పత్రికను కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, వైద్యాధికారులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్ధారణ కోసం చేపట్టే ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు చురుకుగా పాల్గొని కుష్టి వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్షలు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, పొడి చర్మంపై బుడిపలు తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించి వైద్య కేంద్రాలకు తీసుకురావాలన్నారు. 2027 సంవత్సరం నాటికి కుష్టి వ్యాధి లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు దృఢ సంకల్పంతో సర్వే నిర్వహించాలన్నారు. సర్వేను హేతుబద్ధంగా నిర్వహించేందుకు 1611 బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్త్రీ లలో అనుమానిత రోగులను గుర్తించేందుకు ఆశ వర్కర్లను, మగవారిలో కుష్టి అనుమానిత రోగులను పరిశీలించేందుకు మగ వాలంటీర్లు ఏర్పాటు చేశామన్నారు. కుష్టి వ్యాధి ఎలా వస్తుంది, అపోహలు ఏమిటి, రోగిని ఎలా ఆదరించాలి, వ్యాధి లక్షణాలు గుర్తించి సంపూర్ణ చికిత్స అందించేందుకు వైద్య బృందాలు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 85 మంది కొత్త రోగులను గుర్తించి వారికి చికిత్స నిర్వహించడం జరుగుతుందన్నారు. గత పదేళ్లల్లో 1757 మంది కుష్టి రోగులను గుర్తించి వైద్య చికిత్సలను అందించడం ద్వారా కోలుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్. వెంకటరమణ, లెప్రసి, ఎయిడ్స్,టిబి అధికారి డా.శారదాబాయి, పారామెడికల్ ఆఫీసర్ ఈజాజుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను...

# త్వరితగతిన పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ఆడిట్ చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జనవరి 06 సూర్య న్యూస్** రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన అర్జీలను త్వరితగతినపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఓర్వకల్లు మండలానికి సంబంధించి మండల సర్వేయర్ వద్ద 165 పెండింగ్ లో ఉన్నాయని సర్వేయర్ ఏం చేస్తున్నారని కలెక్టర్ ఓర్వకల్లు తహసీల్దార్ ను ప్రశ్నించారు.. రెవెన్యూ సదస్సులు పూర్తికావచ్చాయి అయినా ఒక్క అర్జీ కూడా పరిష్కారం చేయలేదని, కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. మద్దికెర మండలానికి సంబంధించి 81,ఎమ్మిగనూరు 130, పత్తికొండ 80, , కౌతాళం 98, పత్తికొండ 80, ఆలూరు111, ఆదోని 37, కర్నూలు 125, గోనెగండ్ల 59 పెండింగ్ ఉన్నాయని, అర్జీలను పరిష్కరించకుండా ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు..రెండు రోజుల్లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ





ఇంకా ఎటు టు వ్యూ ఆప్షన్ లో 53 పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..సర్వే శాఖకు సంబంధించి లాగిన్ లో వచ్చిన అర్జీలను ఇంకా చూడలేదని, అలాగే డీఎస్ఓ, రిజిస్ట్రేషన్ శాఖల్లో కూడా పెండింగ్లో ఉన్నాయని, చూడడంలో జాప్యం చేయకూడదని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సీఎంవో ఫిర్యాదుల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో,హౌసింగ్ పీడీ, ట్రెజరీ అధికారులను ఆదేశించారు.పీజీఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ నిర్వహించి, సక్రమంగా పరిష్కారం అవుతున్నాయా లేదా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు ...వచ్చే సోమవారానికి ఆడిట్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అర్జీదారుల కొరకు ఏర్పాటు చేసిన వసతులను, దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన వీల్ చైర్స్ ను కలెక్టర్ పరిశీలించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**


**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్ :** కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందాలు జరక్కుండా తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కోడి పందాల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిందన్నారు.ఈ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కోడి పందాలను నివారించేందుకు హైకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో సంయుక్త తనిఖీల బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామస్థాయి బృందంలో వీఆర్వో, పోలీస్ కానిస్టేబుల్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉంటారని.. మండలస్థాయి బృందంలో తహసీల్దార్, ఎస్హెచ్వో, మండల పశు సంవర్ధక అధికారి ఉంటారన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయి బృందంలో ఆర్డీవో/సబ్ కలెక్టర్, డీఎస్పీ/ఏసీపీ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ బృందాలు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. ఎక్కడా పందెం బరులు ఏర్పాటుకాకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని.. నిబంధనల మేరకు తహసీల్దార్లు, ఆర్డీవోలు వారి పరిధిలోని పంచాయతీలకు నోటిఫికేషన్లు జారీచేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పందాలు జరక్కుండా గట్టి నిఘా ఏర్పాటుచేసి, తనిఖీలను ముమ్మరం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**ఈ నెల 14 నుంచి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుంచి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. పశుసంవర్ధక శాఖ.. జంతు సంరక్షణ సంఘాలు, రెవెన్యూ, విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ పక్షోత్సవాలు నిర్వహించాలని సూచించారు. పక్షోత్సవాల సందర్భంగా చర్చలు, నిపుణులతో ఇంటర్వ్యూలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ చట్టాలు, నిబంధనలు తదితరాలపై అవగహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో కైండ్నెస్ క్లబ్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని.. అధికారులు, సిబ్బంది కీలకభాగస్వామ్యంతో పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎం.హనుమంతరావు, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు టిడిపి ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన

# యనగండ్ల టిడిపి నాయకులు

**సి.బెళగల్ జనవరి 06 సూర్య న్యూస్** మండలంలోని ఇన గండ్ల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మండల తిమ్మప్ప గ్రామ అభివృద్ధి కోసం , కోడుమూరు టిడిపి ఇంచార్జ్, సీనియర్ నాయకులు ఎదు రూరు విష్ణువర్ధన్ రెడ్డిని తన




స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకేతో కలిసి, గ్రామ అభివృద్ధిపై సంక్షేమ పథకాలపై మా గ్రామానికి ఎప్పుడు సహాయ సహకారాలు అందించాలని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుటకు తోడ్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈడిగ శంకర్ గౌడ్, నల్లబోతుల శ్రీనివాసులు, ఎంపీపీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గాడమూరి మాణిక్యం మొదలగువారు పాల్గొన్నారు.

# ఓటర్ల తుది జాబితా ప్రచురణ

**:డిఆర్ఓ రాము నాయక్**

**నంద్యాల జనవరి 06 సూర్య న్యూస్** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టి తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. సోమవారం డిఆర్ఓ ఛాంబర్ లో తుది ఓటర్ల జాబితా పత్రలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమ అనంతరం జిల్లాలో 13,92,036 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 1629 పోలింగ్ స్టేషన్ పరిధిలో పురుష ఓటర్లు 6,81, 581మంది, మహిళా ఓటర్లు






7,10,193 మంది, ఇతరులు 262 మంది ఉన్నారన్నారు. అన్ని నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు తుది ఓటర్ల జాబితాను విడుదల చేసి ప్రదర్శిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ తరపున నాగ శివ సాయి సందీప్, సిపిఎం తరపున పి.నరసింహులు, కాంగ్రెస్ పార్టీ తరపున రియాజ్ భాష, టిడిపి తరపున శివరామిరెడ్డి ఎన్నికల విభాగపు సూపరెండెంట్ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు

**ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడండి...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 06 సూర్య న్యూస్** కొత్త సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా వివిధ అభివృద్ధి అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయపు భవనంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ల్యాబ్, మెడికల్ పరికరాల కొరకు కలెక్టరేట్ నుండి 15 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిధులతో బ్లడ్ రిఫ్రిజిరేటర్స్ సెంట్రిఫ్యూజ్ , జీరో టిడిఎస్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు థైరాయిడ్ టెస్ట్ నిర్వహించేందుకు పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి సచివాలయ సిబ్బందికి ఓరింటేషన్ కార్యక్రమం నిర్వహించి పుట్టిన బిడ్డకు జనన






ధ్రువీకరణ పత్రాలు, మరణించిన వ్యక్తులకు మరణ ధ్రువీకరణ పత్రాలు నిర్ణీత గడువులోగా సంబంధిత వ్యక్తులకు పత్రాలు పంపిణీ చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఈ కేవైసీ పూర్తి చేసి కంప్యూటరికరించేలా సచివాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.ఆత్మకూరు పట్టణంలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు మూడు లక్షల మంది వస్తున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడంతో పాటు, వైద్య శిబిరాలు, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డ్యూటీ పాసులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా అధికారుల నుండి సేకరించిన స్టడీ మెటీరియల్ ను జిల్లాలోనీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పదవ తరగతి చదువుతున్న 22,500 మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి జిల్లా అధికారి సంక్షేమ వసతిగృహానికి వెళ్లి స్టడీ మెటీరియల్ పపిణీ చేసి ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా ఆశీర్వదించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే వారం నుండి పదవ తరగతి పరీక్షల సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలతో తాను సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతంలో 19వ స్థానంలో ఉన్నామని గుర్తు చేస్తూ సాధన, సంకల్ప బలం ఉంటే వంద శాతం ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

### రాయల చెరువులోని లీలావతి

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**యాడికి జనవరి 06 సూర్య న్యూస్** మండలంలోని రాయలచెరువు లో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో సోమవారం ఓ దాత అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు నంద్యాల జిల్లా పిఆర్ పల్లి గ్రామానికి చెందిన కరెంటు లక్ష్మీనారాయణ విజయలక్ష్మి దంపతుల కుమారుడు మనీలు బాబు కార్యక్రమం సందర్భంగా ఈ మంచి కార్యం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి పరిమి విక్రమ్ తెలిపారు. అనంతరం వృద్ధులు అందరికీ స్వీట్లు పంచి పెట్టారు.

### సినిమా హత్యల్లో తెలంగాణా లో ఒక న్యాయం

# ఆంధ్రప్రదేశ్‌లో ఒకన్యాయమా..!

**తెలంగాణా లో జరిపిన సినిమా హత్యకు 2 కోట్లు ఒక ఉద్యోగం**

**రెండు సినిమా హత్యలు లకు10 లక్షలా దిల్ రాజ్ ఇది నీకు తగునా.. !**

**మేడా శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 06: సూర్య న్యూస్:** రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ తెలంగాణా లో జరిపిన సినిమా హత్యకు 2 కోట్లు ఒక ఉద్యోగం ఆంధ్రప్రదేశ్ లో రెండు



సినిమా హత్యలు లకు 10 లక్షలా దిల్ రాజ్ ఇది నీకు తగునా ! అని రాష్ట్రయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆక్షేపణ చేసారు. హైదరాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద గల సంధ్య థియేటర్ లో పుష్ప సినిమా కు వచ్చిన సినిమా హీరో అల్లు అర్జున్ ను చూడటానికి వచ్చిన తొక్కిసిలాట ఘటనలోతల్లి రేవతి చనిపోయారు. ఆఘటనలో బిడ్డ తేజ నేటికి కోలుకోలేని స్థితిలో వున్నారు. ఆ ఘటనలో పెద్దమనిషి పాత్ర పోషించిన సినీ నిర్మాత దిల్ రాజ్ అల్లు కుటుంబంతో ఒక కోటి , పుష్ప యూనిట్ నుండి ఒక కోటి దగ్గర వుండి ఇప్పించారు . మృతురాలు భర్త కు ఉద్యోగం సైతం ఇప్పించనున్నారు . చికిత్స పొందుతున్న తేజ వైద్య ఖర్చులు సైతం బరాయిస్తున్నట్టు ప్రకటించు కున్నారు . నిజానికి ఆ ఘటనలో అల్లు అర్జున్ అభిమానులను సంధ్య థియేటర్ వద్దకు రండి అని పిలుపు ఇచ్చినట్టు ఎక్కడా ఆధారాలు లేవు . రామ్ చరణ్ హీరోగా వస్తున్న "గేమ్ చేంజర్ " సినిమా ప్రీ ఈవెంట్ ఫంక్షన్ రాజమండ్రి వేమగిరి ప్రాంతం వద్ద జరుగుతుంది మెగా అభిమానులు తరలి రండి అని సినిమా యూనిట్ నిర్వాహకులనుండి బారిగా పిలుపునిచ్చారు. అందుకు అవసరమగు అధికారిక సహాయ సహకారాలను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ , ఎస్పీ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి , మంత్రి వర్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారికంగా గేమ్ చేంజర్ ఈవెంట్ ను ప్రోత్సాహించారు . ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ప్రభుత్వం నుండి ఈ విధంగా అండ దండలు ఇవ్వటం ఆంధ్రప్రదేశ్ లో ఇదే మొదటి సారి అనుకుంటున్నాము . గేమ్ చేంజర్ సినిమా యూనిట్ పిలుపు మేరకు యువత బారిగా తరలి వచ్చారు . ఇద్దరు యువకుల అకాల మరణానికి కారకులయ్యారు . తెలంగాణాలో జరిగిన ఘటనకు మొత్తంగా రెండు కోట్లు, ఒక ఉద్యోగం, వైద్య ఖర్చులుకు బాధ్యత వహించిన దిల్ రాజ్ ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి లో జరిగిన సినిమా హత్యలకు 10 లక్షలతో చేతులు దులుపు కోవటం తగునా ! దిల్ రాజ్ అని ఆయన హితవు పలికారు . అల్లు కుటుంబాన్ని బెదిరించి మరి పెద్ద మొత్తంలో బారిగా నష్ట పరిహారం ఇప్పించిన దిల్ రాజ్ మెగా కుటుంబం పట్ల మెతక వైఖరితో బాధిత కుటుంబానికి ఎందుకు అన్యాయం చేస్తున్నట్టో దిల్ రాజ్ సమాధానం చెప్పాలి . అల్లు కుటుంబంకు ఒక న్యాయం.మెగా కుటుంబానికి మరో న్యాయంగా దిల్ రాజ్ వ్యవహరించటం పెద్ద మనిషి హోదాకు తగదు . బాధిత కుటుంబాలకు చెరో రెండు కోట్లు , వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని చంద్రబాబు కూటమి సర్కార్ ను, నిర్మాత దిల్ రాజ్ ను , గేమ్ చేంజర్ సినిమా యూనిట్ ను అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు.

### అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని

# ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేక అధికారి విజిట్



**అశ్వాపురం డిసెంబర్ 06 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి సిహెచ్ యాదగిరి, జిల్లా నోడల్ ఆఫీసర్ హెచ్ వెంకటేశ్వర్లు స్పెషల్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తన విసిట్లో భాగంగా తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కళాశాలలోని మొదటి సంవత్సరం విద్యార్థిని ఎస్కే అమ్రిన్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సీఎం సి యు పి లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థినిని సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### మండల కేంద్రంలోని పలు కాలనీల

# సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం నాయకులు డిమాండ్**

**బుక్కరాయసముద్రం జనవరి 06 సూర్య న్యూస్:** బుక్కరాయసముద్రం మండల కేంద్రం చుట్టూ ఉన్న కాలనీలో సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాను




నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి మండల కార్యదర్శి ఆర్ కులాయప్ప మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి మాట్లాడుతూ బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నటువంటి పంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అలాగే ఎరు కుల కులస్తులకు పట్టాలు ఇవ్వాలని ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని జగనన్న లేఅవుట్ లో 4.5.6.7 కాలనీలలో రోడ్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యం వీధిలైట్లు కల్పించాలని ఇందిరమ్మ పూసల కాలనీలలో కల్వర్టులు ఎత్తుగా నిర్మించడం వల్ల వర్షాలు వస్తే మూడు అడుగుల నీరు చేరుతుంది వీటికి కాలువలు నిర్మించాలని ఇందిరమ్మ కాలనీకి పూసల కాలనీకి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కల్వట్లను పూర్తి చేయాలని రోడ్ల వేయాలని డిమాండ్ చేయడం జరిగింది తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సంజీవరెడ్డి సిఐటియునాయకులు నాగేంద్ర పార్టీ మండల కమిటీ సభ్యులు పెద్ద పుల్లయ్య చిన్న పుల్లయ్య చంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదవండి...పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 170 సమస్యలు**

**నంద్యాల జనవరి 06 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన అర్జీలు అర్జీలను క్షుణ్ణంగా చదివి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్జీదారునికి సరైన ఎండార్స్మెంట్ ఇస్తూ రసీదు పొందాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులు రీఓపెన్ కావడానికి గల కారణాలకు సంబంధించి దాదాపు పది అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. 24 గంటల లోపల పరిష్కరించాల్సిన మూడు ఫిర్యాదులు, 34 రీఓపెన్ అయిన ఫిర్యాదులు, 20 సీఎంఓ కార్యాలయపు ఫిర్యాదులు, ఇంకా బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న అర్జీలపై తక్షణమే స్పందించి క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డీఈఓ కార్యాలయానికి సంబంధించి 24 గంటల నుండి 48 గంటల లోపల ఉన్న పెండింగ్ దరఖాస్తులన్నీ ఈరోజే క్లియర్ చేయాలని లేని పక్షంలో బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్తాయని కలెక్టర్ తెలిపారు.








జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్ హౌస్ హెూల్డ్ డేటాలో 93 వేల మంది నమోదు కాలేదని, నంద్యాల పట్టణంలోనే 21 వేల మంది ఉన్నారని ఆధార్ లింక్ చేసి హౌస్ హెూల్డ్ డేటాలో నమోదు కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, బనగానపల్లి, సంజామల మండలాలలో పెండింగ్ లో ఉన్న ఫ్రీ హెూల్డ్ భూముల డేటాను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని ఆర్డీఓ, సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు. **పిజిఆర్ఎస్ స్వీకరించిన కొన్ని సమస్యలు..** ఆళ్లగడ్డ మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తనకు జీవనాధారం ఏమి లేదని తనకు ప్రభుత్వ పింఛన్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. నందికొట్కూరు మండల వాస్తవ్యుడు శ్రీనివాసులు తన రెండు కాళ్ళు పనిచేయటం లేదని తాను ప్రస్తుతం వాకర్ సహాయంతో నడుస్తున్నానని ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదని తనకు మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. నంద్యాల మండలం రైతు నగరానికి చెందిన షేక్ ఖజాబీకి సర్వే నంబర్ 113/2 లో 3 ఎకరాల భూమిలో 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నాననీ నా పేరు ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 170 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

### జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె గిరిని సన్మానించిన

# ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి





**హెూళగుంద జనవరి 06 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుసినె విరుపక్షి పార్టీలో పలు పదవులు పొందిన వారికి సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు యస్కె.గిరి మరియు తదితరులను ఆయన సత్కరించి పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె గిరి మాట్లాడుతూ ఒక్క సామాన్య కార్యకర్తకు జిల్లా ఉపాధ్యక్షులు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే బుసినె విరుపాక్షికి మరియు సోదరుడు బుసినె వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. చివరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడినా ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ పదవులు సముచిత స్థానం కల్పిస్తోందని అందుకే పార్టీలో ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు జడ్పీటీసీ లు,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎంపీటీసీలు, సర్పంచు లు,బివిఆర్ అభిమానులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### NHRC రాయలసీమ డివిజనల్ జనరల్ సెక్రటరీగా

# గోరంట్ల వైస్ ప్రెసిడెంట్ ప్రజా సేవకులు రాజారెడ్డి

**NHRC నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ వెల్లడించారు**

**శ్రీ సత్యసాయి బ్యూరో జనవరి06 సూర్య న్యూస్** గోరంట్ల మండల కేంద్రానికి చెందిన వైస్ ప్రెసిడెంట్ ప్రజా సేవకులు రాజారెడ్డిని NHRC రాయలసీమ డివిజనల్ జనరల్


NATIONAL HUMAN RIGHTS COUNCIL (NHRC)
राष्ट्रीय मानवाधिकार परिषद (NHRC)
REGISTERED BY NCT, NEW DELHI, GOVT OF INDIA
Registered No: 515 / 2022 ( Under Trust Act 1882), National wide organization
In Association with " ANDHRA PRADESH HUMAN RIGHTS COUNCIL ASSOCIATION "
Regd by Govt of ' NITI AAYOG ' (Darpan) Unique ID: AP/2022/0309127 of NHRC
Registered by " MINISTRY OF CORPORATE AFFAIRS, INDIA "
Regd No: CSR00016887 of NHRC, CSR00016883 of APHRCA
Regd No: 65 of 2021 of AHRCA, / Regd by Ministry of Social Justice and Empowerment of India
Regd by Govt of 'Trade Mark India Regd No 5202524/ TRADE MARK Act 1999
Regd Global standard ISO 9001:2015, Certificate No : GSC/0924/023,
Certificate of UCS (IAF) Certification No : UCSPL8924102213
NITI Aayog
Certificate of Legal Eligibility
Mr. C. RAJA REDDY
Divisional General Secretary (Rayalaseema)
Reg ID No : NHRC-AP-RD-186R
On behalf of The National Chairman National Human Rights council NHRC as above granted Post the bellowed commitments are Legally applicable as per the Deed of the Trust and by law of N.H.R.C to give best Service to the Society in National wide
As per the commitments , the organization established to protect and promote the Human Rights, to protect the women and child Rights, to protect and promote the Constitution and Law, to give support Labour and Poor, women and empowerment, Child care and protection, works for Social Justice and empowerment, works for education , works against Crime, Violence, Corruption, and rights to fight for Rights of equality among Human, works for Animal protection rights, Counselling among the family issues, right to work for the Nature and forest empowerments,, Right to protect Government and non Government employee rights, right to fight for fundamental Rights as per Constitution of India.
United Nations
Dr P. SAMPATH KUMAR
MBBS., MD., CLL (Labour Law)
NATIONAL CHAIRMAN

సెక్రటరీగా నియమించినట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలుపుతూ రాజారెడ్డి కి సంబంధించిన ఐడి కార్డును విడుదల చేశారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాయలసీమ డివిజనల్ సెక్రటరీ ఉప సర్పంచ్ రాజారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేస్తానని తెలిపారు. ఏ సమస్యలు వున్న తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఎన్.హెచ్.ఆర్.సి లో కొనసాగుతున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుటుంబ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు



**పామిడి జనవరి 06 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం మూల విరాట్ కి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు రాము స్వామి ఆలయ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఇక్కడ ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సోమవారం భక్తాదులతో భజన గానములు చేయించడమే గాక స్వామివారిని దర్శించుకోవడానికి ఇతర రాష్ట్రాల నుంచి భారీగా తరలివస్తుంటారు ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దదుచుకుంటే వారి కోరికలు నెరవేరుతాయి భక్తులు విశ్వాస నమ్మకమని తెలియజేశారు.

# జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహెూత్సవం

**బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు**




**తూర్పుగోదావరి /రాజానగరం జనవరి 06 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 5 6 తేదీలలో జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహెూత్సవ కార్యక్రమాలు జరుగుతాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు అన్నారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహెూత్సవం బ్రోచర్ ను ఉపకులపతి ఆచార్య వై శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఒక భాగంగా ఉన్నాయని వాటి పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. గిరిజన చరిత్ర, సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుకునేందుకు జాతీయ స్థాయిలో గిరిజన సాంస్కృతిక మహెూత్సవం ను జయప్రదం చేయాలని పెర్కొన్నారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కరంసి అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడవత్ విష్ణునాయక్ నిర్వహకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. విజయనిర్మల, మాజీ టీఎస్ఎఫ్ నాయకులు అసిస్టెంట్ ప్రొఫెసర్ వరహాలదొర , అధ్యాపకులు రంజిత్ నాయక్ , సేలం హనుమంతు, విశ్వవిద్యాలయ టీఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఆంగ్ల విద్యను దూరం చేసే కుట్ర

**సర్కారు బడుల్లో ఇంగ్లీష్ విద్య ను రద్దు చేస్తే సహించం...విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్ ఆచారి**

**ఎమ్మిగనూరు జనవరి 06 సూర్య న్యూస్** నగరంలోని కళ్యాణ మండపంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక మరియు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ జయంతి వారోత్సవాలు సందర్భంగా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శేఖర్ నాయుడు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నాగమ్మ పూలే మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పట్నం రాజేశ్వరి మల్లెల గ్రూప్ అధినేత ఆల్ఫ్రెడ్ రాజు ,విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్ ఆచారిబీసీ సంఘం నాయకులు రామచంద్ర, గణేష్ ,బతకన్న ఎం జి పి నాయకులు ఖాద్రి భాష, చాంద్ బాషా, పాల్గొన్నారు ముందుగా సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ ప్రతి మహిళా సావిత్రిబాయి పూలే నీ ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు తెలంగాణలో మాధరి ఆంధ్రప్రదేశ్లో కూడా సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధి దినోత్సవం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు అనంతరం విద్యార్థి




సమైక్య రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్య ను కొనసాగించింది అని,పేద విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలలో చదువులు కొనే ఆర్థిక పరిస్థితి బాగోలేక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని ప్రస్తుతం పేద విద్యార్థులకు ఆంగ్ల విద్య చాలా ముఖ్యమని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం కుట్ర పండుతోందని ఆవేదన వ్యక్తం చేశారు పేద విద్యార్థులు ఇంగ్లీష్ విద్యను చదవొద్దా అని ప్రశ్నించారు పేద విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు పొందాలంటే ఇంగ్లీష్ లో ప్రావీణ్యం చాలా అవసరమని తెలిపారు అదేవిధంగా విద్యాహక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు భారతమ్మ ,ఎల్లేశమ్మ , సుశీలమ్మ , కాసింబి, మరియమ్మ, రహీంబి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సూర్య వెలుగు
మంగళవారం 07 జనవరి, 2025

### ఆర్ఆర్ డాబా ప్రారంభోత్సవ కార్యక్రమంలో

# పాల్గొన్న కాకర్ల సురేష్






**బసినేనిపల్లి జనవరి 06 సూర్య న్యూస్** సీతారామపురం మండలం బసినేనిపల్లి గ్రామంలో ఆర్.ఆర్ డాబా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పొన్నుబోయిన చెంచల్ బాబు యాదవ్ గారితో కలసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని డాబాను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్.ఆర్ డాబా నిర్వాహకులైన టువంటి బద్వేలి రమణరెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసి, డాబా దినదినాభివృద్ధి చెందాలని మన స్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో

# ముక్కోటి ఏకాదశి వేడుకలు

**పులివెందుల జనవరి 06 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలో వెలసిన మధ్యరంగంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి



వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి తెలిపారు. పదో తేదీ తెల్లవారుజాము నుంచి స్వామి వారి దర్శనం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. శాశ్వత రథోత్సవ ఉభయ దారులు, మహా కుంభాభిషేకం జరిపించిన మేడం వంశీయులు, దినేష్ మెడికల్ స్టోర్స్ అధినేత మేడం దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల కళ్యాణం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని వెల్లడించారు. అలాగే భక్తుల సహకారంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారు పులివెందుల పురవీధులలో భక్తులకు సందర్శనమిస్తారని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

**13వ తేదీన గోదాదేవి శ్రీ రంగనాథల కళ్యాణం...** సంక్రాంతి ఉత్సవాలు కూడా ఆలయంలో ఘనంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 13వ తేదీన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా మాత శ్రీరంగనాథ స్వాముల కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాలపై పోలీసులు దాడి

### ముగ్గురు వ్యక్తులు పై కేసు నమోదు

**ఆత్రేయపురం జనవరి 06సూర్య న్యూస్ :** కోడిపందాలపై పోలీసులు దాడి చేశారు.ఎస్సై ఎస్ రాము, తెలిపిన వివరాలు ప్రకారం, మండలం ర్యాలీ గ్రామ శివారున కోడిపందాలు జరుగుతున్నాయన్న సమాచారం పై ఆత్రేయపురం సిబ్బంది కలిసి దాడి చేసి, ఆరుగురుని అదుపులోకి తీసుకొని, రెండు కోళ్ళు, రెండు కత్తులు, 3100 రూపాయలు నగదు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా

# 2025 సం పోలీస్ డైరీ ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 06సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ చేతుల మీదుగా 2025 సం పోలీస్ డైరీ ఆవిష్కరించారు.వారితో పాటు



రాజమహేంద్రవరం జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ , ఇన్స్పెక్టర్(ఎస్ బి) అనసూరి శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్ (డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి , పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘురాం, ఇతర అసోసియేషన్ సభ్యులు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### తాసిల్దార్ మనోహర్

**జగ్గయ్యపేట జనవరి 06 సూర్య న్యూస్** రెవెన్యూ సదస్సు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మనోహర్ అన్నారు. మండలంలోని బుడవాడ రెవిన్యూ



పరిధిలో త్రిపురవరం గ్రామంలో సోమవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. భూమి సరిహద్దుల విషయంపై నాలుగు అర్జీలు అందజేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ రెవిన్యూ సదస్సులో గ్రామ పంచాయతీ కార్యదర్శి దుక్కే రంగారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సూర్య కుమారి, సర్వేయర్ చిన్న రాజా విఆరోఓ వరలక్ష్మి గ్రామ మాజీ సర్పంచ్ పొట్టపొంగు బాబురావు గడ్డం హుస్సేన్ బాల్య నాయక్ జి. రామకృష్ణ, గడ్డం శ్రీనివాసరావు, కానూరు కిషోర్ బాబు, కానూరు నాగేశ్వరావు (పండు), విఆర్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ములు ఇద్దరూ కలిసి ఇసుకను దోచేస్తున్నారు

### మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

### కలియుగ కుంభకర్ణుడు చంద్రబాబు నాయుడు ఇకనైనా నిద్రలేవాలి

### బంట పేరుతో వసూలు చేసేది 600రూ లేబర్ లకు ఇచ్చేది 300రూ దయచేసి శ్రామికుల కడుపు కొట్టొద్దు చిర్ల జగ్గిరెడ్డి

**ఆలమూరు జనవరి 06సూర్య న్యూస్ :** చంద్రబాబు నాయుడు గతంలో ఇదే జొన్నాడలో సక్రమమైన ఇసుక గుట్టతో సెల్ఫీ



తీసుకున్నారు ఇప్పుడు కూడా రండి అక్రమమైన ఇసుక తో సెల్ఫీ తీసుకోండి అని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో మోహన్ రెడ్డి ఆఫీస్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గం లో ఉచిత ఇసుక పేరు చెప్పి దోచేస్తున్నారని మీ పత్రిక అయిన ఆంధ్రజ్యోతి పేపర్ లో నిన్న “”జొన్నాడలో ఇసుక లూటీ”” అనే కథనం ప్రచురించబడిందని పేపర్



చూపించారు. కూటమి ప్రభుత్వం నాయకులు ఎమ్మెల్యే సత్యానందరావు ప్రోత్సాహంతో పగలంతా డంపింగ్ చేసి ఆ ఇసుకను రాత్రంతా లిఫ్టింగ్ చేసి ఆయన సుమారుగా రోజుకు 40 లక్షల వరకు సంపాదిస్తున్నారని నేను చెప్పడం కాదు సాక్షాత్తు ఎన్ వీ ఛానల్లో వచ్చినట్టు ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు గారు చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఒకవైపున ఇసుక దోపిడీని అరికడదాం అని చెప్పి రెండువైపున ఈ ప్రజలను దోచుకు తినండి అని చెప్పి ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తున్నారు ఇకనైనా చంద్రబాబు గారు



నిద్ర లేచి ఈ అవినీతి పాలనను అరికట్టాలి అని డిమాండ్ చేశారు. అనంతరం ఇసుక గుట్టల దగ్గరికి నాయకులు కార్యకర్తలతో సహా వెళ్లి జనసేన మరియు టిడిపి అక్రమంగా నిల్వచేసిన ఇసుక గుట్టపై నుంచుని చంద్రబాబు ఇకనైనా నిద్రలేవాలి అనినినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వైయస్సార్ పార్టీ జడ్పిటిసిలు, గ్రామ సర్పంచులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన

# ప్రభుత్వ డాక్టర్స్



**పామిడి జనవరి 06 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్నటువంటి వైద్యులు శివ కార్తీక్ రెడ్డి మహేష్ సిబ్బంది చేతుల మీదుగా సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం డాక్టర్లు సిబ్బంది మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో సూర్య జాతీయ వెలుగు దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పని చేయడమే గాక ఉన్నది ఉన్నట్టు రాస్తూ చాలామంది అండగా ఉండటమే గాక అవినీతిని బయటకు పేడుతు తప్పు చేస్తే ఎంతటి వాళ్ళు ఉపేక్షించే ఏ విధంగా పనిచేస్తున్నటువంటి సూర్య వెలుగు దినపత్రిక సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ హెడ్ నర్సు శివకుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మినీ గోకుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే కాకర్ల

### రైతన్నలకు అండదండగా ఉంటా

### పాడి పరిశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా





**సీతారామపురం జనవరి 06 సూర్య న్యూస్** సీతారామపురం మండలం బసినేనిపల్లి పంచాయతీ లోని ఎస్.ఆర్ నగర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన మినీ గోకుల షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని మినీ గోకులమును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతన్నలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పాడి పరిశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇలాంటి మినీ గోకులాల వలన రైతన్నల జీవన విధానం మెరుగుపడడానికి, వారి కుటుంబ ఆదాయం పెంచుకోవడానికి ఉపయోగపడే విధంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి, జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిజం

### :-టౌన్ సీఐ శ్రీనివాసులు







**ఎమ్మిగనూరు టౌన్ జనవరి06 సూర్య న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులు ని టౌన్ సీఐ శ్రీనివాసులు అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం సూర్య వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక 2025నూతన సంవత్సరం క్యాలెండర్ టౌన్ సీఐ, శ్రీనివాసులు టౌన్ ఎస్సై డాక్టర్ నాయక్ రూరల్ ఎస్సై శ్రీనివాసులు చేతుల మీదగా ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా టౌన్ సీఐ మాట్లాడుతూ సూర్య వెలుగు తెలుగు జాతీయ దినపత్రికకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల... పరిష్కార వేదికలో 6 అర్జీలు

**పెడన జనవరి 06 సూర్య న్యూస్:** గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి పెడన,గూడూరు , బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో నుండి 6 అర్జీలు వచ్చాయి అని ఆయా మండలాల తాసిల్దార్లు తెలియజేశారు. పెడన మండలం నుండి కాకర్లమూడి గ్రామం నుండి పంచాయతీ రోడ్డు గురించి ఒక అర్జీ, పెడన మున్సిపాలిటీ నుండి పెన్షన్ కొరకు ఒక అర్జీ వచ్చాయని తాసిల్దార్ కే అనిల్ కుమార్ తెలియజేశారు. కృత్తివెన్ను మండలంలో ఒక అర్జీ వచ్చిందని, సంగమూడి గ్రామం నుండి తన భూమి రికార్డులలో 22(ఏ)లోకి వెళ్లిందని, దాని నుండి తొలగించాలని అర్జీ పెట్టుకున్నారని దానిని ఆన్లైన్ చేయడం జరిగిందని ఆర్ ఐ సి హెచ్ మాధవి తెలిపారు. బంటుమిల్లులో పెద్ద తుమ్మిడి గ్రామంలో బాటను ప్రక్కన ఉన్న చెరువుల యజమాని ఆక్రమించుకున్నారని అర్జీ వచ్చిందని దాన్ని పరిష్కరించేందుకు పంచాయతీకి సూచించామని మండల తాసిల్దార్ వివి భరత్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యే నిధుల నుండి 10 శాతం క్రీడల అభివృద్ధికి కేటాయిస్తా

### నియోజకవర్గం ఆర్థిక అభివృద్ధి చెందాలంటే యువత ఉద్యోగ అవకాశాల వైపు పయనించాలి

### నియోజకవర్గ వ్యాప్తంగా ఫిబ్రవరిలో జాబ్ మేళా నిర్వహిస్తాం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

### వి ఎం సి ఏ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్







**వింజమూరు జనవరి 06 సూర్య న్యూస్** ఎమ్మెల్యే నిధులనుండి 10% క్రీడల అభివృద్ధికి ఉపయోగిస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న వి ఎం సి ఏ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయ కార్యక్రమం అనంతరం బ్యాట్ తో బాలును కొట్టి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు వచ్చే ఏడాది నుండి ఎమ్మెల్యే నిధులనుండి 10% క్రీడల అభివృద్ధికి ఉపయోగిస్తానని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మరియు వింజమూరులో యువత ఎక్కువగా ఉన్నారని వారందరూ కూడా ఉద్యోగ అవకాశాల వైపు వెళ్లాలని తద్వారా నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.ఫిబ్రవరిలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చిన్నతనం నుండి ఆటలంటే ఇష్టమని క్రీడలను ప్రోత్స ఇస్తానన్నారు. గత 15 సంవత్సరాలుగా వింజమూరులో నిర్వహిస్తున్న వీఎంసీఏ టోర్నమెంట్ ఆర్గనైజర్ లను అభినందించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా, కోలాహలంగా జరుపుకోవాలని అన్నారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, గువ్వల కృష్ణారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, ఎస్ కె ఖాజావలి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కె శ్రీనివాసులు నాయుడు, జూపల్లి వెంకటేశ్వర్లు, వింజమూరు ఎస్ ఐ వీర ప్రతాప్, వి ఎం సి ఏ టోర్నమెంట్ ఆర్గనైజర్ సంధని, సురేష్, ప్రకాష్, సిద్ధిక్, సునీల్, పీడీ కృష్ణ సహకరించిన దాతలు పల్లాల ప్రసాద్, ఈస్ట్ వర్డ్ కరస్పాండెంట్ మధుబాబు, ఐ ప్లేయర్స్ ప్రిన్సిపాల్ వెలుగోటి రోజా తదితరులు ఉన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్

**28 అర్జీల స్వీకరణ..చట్టపరిధిలో అర్జీలు పరిష్కరిస్తా**

**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్**


**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 06 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(ఎడ్మిన్) ఎన్. బి. ఎం. మురళీకృష్ణ , ఇన్స్పెక్టర్( ఎస్ బి) శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్( డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మోటూరి వారి రామాలయం అంటూ
# ప్లెక్సీలను పెట్టిన వారిపై చర్యలు తీసుకోండి

**ఆర్డీఓ కి వినతిపత్రాన్ని అందజేసిన గంద్రోతు వీరగోవిందరావు**

**రావులపాలెం జనవరి 06 సూర్య న్యూస్ :** సమస్యను పరిష్కరించాలని వీరగోవిందరావు కొత్తపేటలోని రెవిన్యూ డివిజనల్ అధికారి. పి. శ్రీకర్ కి గంద్రోతు వీరగోవిందరావు వినతిపత్రంను అందజేశారు. కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో భవనం వద్ద జరిగిన విషయాలను పలుమార్లు పిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదని ఆయన సున్నంగా ఆర్డీఓకి వివరించి ఆధారాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రజాసమస్యల పరిస్కార వేదికలో ఆర్డీఓకి అందజేశారు. ఈ సందర్భంగా వీరగోవిందరావు మాట్లాడుతూ గ్రామంలో పచ్చని ప్రశాంతమైన వాతావరణం కలిగిన పంచాయతీ వీధిలో కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో మోటూరి వారు కొంతమంది కావాలనే కమ్యూనిటీ హాల్ కి మోటూరి వారి శ్రీకోదండ రామాలయం మని వారి ఇంటి పేరును ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్ భవనం వద్ద రాజకీయ నాయకుల ఫొటోలతో మోటూరి వారి రామాలయం అని ఫ్లెక్సీలను ముద్రించి వివాదాలు సృష్టిస్తు నిత్యం గొడవలకు దిగుతున్నారన్నారు. గ్రామంలో మోటూరి వారి ఇంటి పేరుతో రామాలయం అనేది లేనే లేదన్నారు అక్కడ ఉన్నది శిలాఫలకం కలిగిన ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనమన్నారు భవనం నిర్మాణం పూర్తిఅయిన తర్వాత ప్రజాప్రతినిధులు పెద్దలు ఆనాడు నాకు భవనం తాళాలను అప్పగించారన్నారు ఆనాటి నుండి కమ్యూనిటీ హాల్లో ప్రజా. సేవా.భక్తి కార్యక్రమాలను నిర్వహించుకునేవారమన్నారు. నూతన పంచాయతి నిర్మాణం కోసం కొన్నాళ్ళు కమ్యూనిటీ హాల్ భవనంలోనే పంచాయతీ విధులు నిర్వహించారని కాళీ చేసిన తర్వాత హెల్త్ సిబ్బంది,ఇందులోనే ప్రజలకు వైద్య సేవల్ని అందించారన్నారు తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలు సామాజిక సమావేశాలు. మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరిగిందన్నారు అద్వానంగా తయారు కావడంతో చుట్టుపక్కల వారు ప్రజలందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని పూర్వం రామాలయం కావడంతో గ్రామం క్షేమం కోసం కమ్యూనిటీ హాల్ భవనంలో పెద్దలు చుట్టుపక్కల ప్రజలందరు కలిసి శ్రీసీతారామలక్ష్మణహనుమాన్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజలు చేసుకుంటూ దర్శించుకుంటున్నారన్నారు. అప్పటి నుండి ప్రజలంతా పంచాయతీ వీధి కమ్యూనిటీ హాల్ రామాలయంగా పిలుచుకుంటున్నారని అలా పిలుచుకోవడం గ్రామంలో ఎవరికి అభ్యంతరాలు లేవన్నారు. గత ఏడాది మే మూడు తేదీన నా వద్ద నుండి మోటూరి వారి కుటుంబికులు భవనం తాళాన్ని పట్టుకెళ్ళి తిరిగి ఇవ్వలేదని ఆయన తెలిపారు. కొంతమంది మోటూరి వారి యువత పెద్దలంతా కలిసి ఏకమై ఇది మా అడ్డా ఇది మా స్థలం. అది కమ్యూనిటీ హాల్ కాదు మా మోటూరి వారి రామాలయం అంటూ ఇంటి పేరుతో దౌర్జన్యంగా ప్రవరిస్తున్నారన్నారు భవనం సమస్య పరిష్కారం కాకుండా పండుగల వేళ సంబరాల వేళ రెచ్చగొట్టి మోటూరి వారు గొడవలు చేస్తున్నారు. శిలాఫలకమున్న ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ కి హాల్ వద్ద మోటూరి వారి ఇంటి పేరుతో రాజకీయం చేస్తు అందరి మనోభావాలను దెబ్బతిస్తున్నారు. కమ్యూనిటీ హాల్ వద్ద గానీ ఆ ఆవరణలో గానీ వారి ఇంటి పేరుతో మోటూరి రామాలయంగా పేర్లను ఏర్పాటు చేయకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా గ్రామంలో మైక్ ద్వారా మోటూరి వారి రామాలయం అని ప్రచారం చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వివాదాలు లేకుండా భవనంకు స్టిల్ అక్షరాలతో కమ్యూనిటీ హాల్ అనే పేరును ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన కోరారు.




# భూ దందాలను అడ్డుకుంటాం

**-పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**తిప్పిరెడ్డిగారిపల్లి భూ మాఫియా పై ఉక్కుపాదం మోపిన పార్టీ శ్రేణులు**

**చిన్నగొట్టిగల్లు జనవరి06 సూర్య న్యూస్** భూ దందాలను అడ్డుకుంటామని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి పేర్కొన్నారు. సోమవారం తిప్పి రెడ్డి గారి పల్లి పంచాయతీలో పడగ విప్పిన భూ మాఫియాలపై కూటమి శ్రేణులు ఫైర్ అయ్యారు. తిప్పిరెడ్డిగారి పల్లి పంచాయతీ గ్రామ సర్వే దాఖలా 780 నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూములను గత ప్రభుత్వ హయాంలో పది ఎకరాలకు పైగా భూమాఫియా దారులు కబ్జాలు చేశారు. దీనిపై అప్పట్లో రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదు. భూ మాఫియా దారులకు ఉన్న రాజకీయ పలుకుబడి, వారికున్న అధికార బలంతో కోట్ల రూపాయలు విలువచేసే భూములన్ని కొల్లగొట్టారు. అయితే కూటమి ప్రభుత్వంలో బెల్లంకొండ మురళి పార్టీ శ్రేణులతో కలిసి భూధందాలకు అడ్డుకట్టవేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలకు గట్టి నమ్మకంతో పాటు విశ్వాసం పెంపొందుతున్నది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా కూటమి శ్రేణులు పని చేస్తున్నాడు ప్రజలు హర్షాతి హర్షాలను వ్యక్తం చేస్తున్నారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేక చిర్ల తప్పుడు ఆరోపణలు


**రాష్ట్రంలో జగన్, నియోజకవర్గం లోజగ్గిరెడ్డి అవినీతిని భరించలేకే కూటమికి,నాకు భారీ విజయాన్ని ఇచ్చారు : ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం జనవరి 06సూర్య న్యూస్ :** అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పితామహులు రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి,కొత్తపేటలో చిర్ల జగ్గిరెడ్డి అని విమర్శించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుంటే అవినీతి పితామహుడు జగ్గిరెడ్డి ఇసుకలో అవినీతి జరిగిందనడం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నదులలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడించడమే కాకుండా అనుమతులకు విరుద్ధంగా నదులలో చెరువులను తలపించేలా ఇసుక తవ్వకాలు చేసి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు. ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వచ్చిందని అందులో లోటుపాట్లు ఉంటే విమర్శనాత్మకంగా స్పందిస్తే సరిచేసుకుంటామని అదుపుతప్పి మాట్లాడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం హయాంలో జొన్నాడలో అవినీతి ఇసుక కొండల్లా ఇసుక గుట్టలు ఉంటే చంద్రబాబు నాయుడు సెల్ఫీ తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న ర్యాంపుల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా కలుసుకుంటామని పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదని సత్యానందరావు చమత్కరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను ఆదాయ వనరుగా మార్చి కోట్లు కొల్లగొట్టారని,నేడు ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కూటమి పార్టీలు కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధికి, ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వెళ్తుంటే మా అన్నదమ్ములను చూసి పచ్చకామెర్ల వారికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే చందాన జగ్గిరెడ్డి అవినీతి కళ్లకు అవినీతిలా కనిపిస్తుందని సత్యానందరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్,కొత్తపేటలో జగ్గిరెడ్డి అవినీతి భరించలేక ప్రజలు రాష్ట్రంలో కూటమి పార్టీలకు, నియోజకవర్గంలో తనకు భారీ మెజారిటీ విజయాన్ని అందించారని సత్యానందరావు తెలిపారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు మాని చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని సత్యానందరావు జగ్గారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు, రావులపాలెం మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, తెలుగు యువత చిలువూరి సతీష్ రాజు, సాగర్, భాస్కరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేత శీను, పల్లి ఏసు, కంఠం శెట్టి శ్రీనివాసు, రామకృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అబాకస్ జోనల్ స్థాయి స్మరాత్మక పరీక్షలో ప్రతిభ కనబరిచిన
# ఉషోదయ పాఠశాల విద్యార్థులు

**హిందూపురం జనవరి 06సూర్య న్యూస్** విశ్వం ఎడిటెక్ వారి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని స్థానిక ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అబాకస్ ,వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయిలో పోటీ పరీక్షలు నిర్వహించారు .ఈ పరీక్షలలో వివిధ పాఠశాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారు, హిందూపురం మండలంలోని పెద్ద గుడ్డం పల్లి ఉషోదయ పాఠశాల, పట్టణంలోని బాలాజీ ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ కే శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు చరణ్, మైత్రి అత్యంత ప్రతిభ కనబరిచారు ,ఈ విద్యార్థులు వేదిక్ మాథ్స్, వాల్యూం వన్, అబాకస్ జూనియర్ లెవెన్ వన్ లో ,జోనల్ స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైనారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, కిరణ్మయిరెడ్డి , ఏ జిఎం రవీంద్రారెడ్డి ,ప్రిన్సిపల్ శివరాం, పరిపాలన అధికారులు లక్ష్మీ, అరుణకుమారి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. డివిజన్ సాయి, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ సోమవారం ఉషోదయ పాఠశాలలో అభినంద సభను ఏర్పాటు చేశారు ,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పురం మండల విద్యాధికారి గంగప్ప హాజరైనారు, సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అబాకస్ ,వేదిక్ గణితం విద్యార్థులకు బోధించడం వల్ల గణితం పట్ల కష్టమనే భావన ఉండదని, సులభంగా విద్యార్థులు గణిత నేర్చుకుంటారని తెలిపారు. కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం అనుగుణంగా భవిష్యత్తులో ఉన్నత స్థాయి అదిరోహించడానికి ఇలాంటి పరీక్షలు రాయడంలో కచ్చి తత్వం ,వేగం ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు.



## నిరసనకు పిలుపునిచ్చిన
# మధ్యాహ్న భోజన కార్మికులు

**కృష్ణా బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి( ఏఐటియుసి అనుబంధం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం విద్యాశాఖ కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నట్లు మిడ్ డే మీల్స్ ప్రతినిధులు సోమవారం తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు 10,000 చేయాలని, పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 30 రూపాయలకు పెంచాలని అదేవిధంగా పని చేసే ప్రాంతంలో కార్మికుల భద్రత పలు అంశాలపై మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## ప్రజాసమస్యల పరిష్కారంపై
# ప్రత్యేక దృష్టి సారించండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు**

**నెల్లూరు జనవరి 06 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్‌రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**దివ్యాంగుల ట్రైసైకిళ్ల తయారీని ప్రారంభించాలి..** దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం పరిధిలో వున్న ట్రైసైకిళ్ల కర్మాగారాన్ని తిరిగి పునరుద్ధరించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి ఆధ్వర్యంలో వికలాంగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నెల్లూరులో వున్న ట్రైసైకిళ్ల కర్మాగారం నుంచి ట్రైసైకిళ్లు తయారుచేసి జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోని వికలాంగులకు అందించేవారని, గత కొంతకాలంగా ఇక్కడ తయారీని నిలుపుదల చేసినట్లు చెప్పారు. దివ్యాంగుల కార్పొరేషన్ అధికారులు తమను చులకనభావంతో చూస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా ఇక్కడ సైకిళ్లను తయారు చేయడం లేదని, వెంటనే ట్రైసైకిళ్ల కర్మాగారాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి వికలాంగులకు సహాయం చేయాలని కోరారు. బదిరులు జిల్లా కలెక్టర్ ను కలసి పుష్ప గుచ్చాం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 247 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 138, మున్సిపల్‌శాఖకు సంబంధించి 21, సర్వేకు 17,పంచాయతీరాజ్‌శాఖకు 14, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 8 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, హౌసింగ్ పీడీలు నాగరాజ కుమారి, వేణుగోపాల్, ఎస్‌సి, బిస ఎస్టి వెల్ఫేర్ అధికారులు శోభారాణి,వెంకట లక్ష్మమ్మ ,పరిమళ , డిటిసి చందర్, డిఇఓ బాలాజీ రావు, పిడి డ్వామా డీఎంహెచ్వో సుజాత డిసిఓ గురప్ప,ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి పంచాయత్ రాజ్, ఆర్ అండ్ బి లు,పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## హొలగుంద - ఆదోని ప్రధాన రహదారిని నిర్మించాలంటూ...
# కాంగ్రెస్ మిత్రపక్షాల పాదయాత్ర సఫలీకృతం

**ఆదోని సబ్ కలెక్టర్ కు సమస్యను వివరించిన కాంగ్రెస్ వామపక్ష ప్రజాసంఘాల నేతలు**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మరియు ఆలూరు ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**హొళగుంద జనవరి0 6సూర్య న్యూస్:** మండలంలోని హొలగుంద – ఆదోని ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారడంతో కాంగ్రెస్ మరియు మిత్రపక్షాలు సిపిఎం సిపిఐ ఎంఆర్పిఎస్ తదితర ప్రజా సంఘాల నేతలు జిల్లాలోనే మొట్టమొదటిసారిగా మరియు ప్రధానంగా హొలగుంద మండల కేంద్రం నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టిన పాదయాత్ర సఫలీకృతంగా ముగిసింది. ఈ పాదయాత్రకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడుమూరు మురళీకృష్ణ మరియు ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ, హొళగుంద అమానుల్లా, ఎమ్మార్పీఎస్ కత్తి రామాంజనేయులు, గూల్యం ఎల్లప్ప సిపిఎం తాలూకా నాయకులు నారాయణస్వామి, హొలగుంద వెంకటేష్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా వారు హొళగుంద మండల కేంద్రం నుండి హెబ్బటం, నాగనాతనహల్లి, ధనాపురం, కల్లుబావి మీదుగా ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం హెబ్బటం మరియు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అక్కడ సబ్ కలెక్టర్కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. వక్తలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, హొళగుంద ఆదోని ప్రధాన రహదారిని వెంటనే మరమ్మతులు చేపట్టి స్థానిక రైతులకు ఇచ్చిన హామీలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి పథకాలను కూడా ప్రజలకు చేరవేయలేదని ప్రస్తుతం హొలగుంద ప్రధాన రహదారి సమస్యను పూర్తిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి సహకరించిన మిత్రపక్షాల వారికి మరియు వామపక్షాలు ప్రజా సంఘాల నేతలకు వారు కృతజ్ఞతలను తెలిపారు. అలాగే నేటి నుండి ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీతో పాటు అన్నిమిత్ర వామపక్షాల వారు ఐక్యతగా ముందుకు వచ్చి పోరాటాలకు సిద్ధం కావాలని, అంతేకాకుండా ఈ కార్యక్రమం ఇంతటితో కాకుండా ఇప్పటినుండి జిల్లా వరకు కూడా ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని ఇందుకు ప్రజా సంఘాలు మిత్ర పక్షాలు కూడా తమ వంతు సహకారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం కాశీం వలి,ఆదోని నియోజకవర్గం సమన్వయకర్త రమేష్, మండల రజక సంఘం నాయకులు మంగయ్య,వామపక్షాలు నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పంచ గుండిగ వెంకటేష్, లింగంపల్లి రామాంజనేయులు,ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ, సిపిఐ సిపిఎం ప్రజాసంఘాల నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.








సూర్య



# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి

**- చిన్నగొట్టిగల్లు మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**స్వచ్ఛ భారత్ మిషన్ తో ట్రాక్టర్ పంపిణీ**

**ఎమ్మెల్యే పులివర్తి నాని పనితీరుపై సర్వత్రా హర్షాతిరేఖాలు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 06 సూర్య న్యూస్** పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు.



సోమవారం ఎమ్మెల్యే పులివర్తి నాని స్వచ్ఛభారత్ మిషన్ పథకంతో భాకరాపేట పంచాయతీకి ట్రాక్టర్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పారిశుద్ధ్య పనుల కోసం లక్షల రూపాయలు వెచ్చించి ఆటోలను పంపిణీ చేసినా, వాటిని పక్కనపెట్టి వాటి స్థానంలో గుత్తేదారులు సొంత ట్రాక్టర్ లను పారిశుద్ధ్య పనులకు ఉపయోగించి వేలకు వేల రూపాయలను సొంత ఖాతాలోకి దారి మళ్ళించుకోవడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుత్తేదారులకు ఇచ్చిన ప్రభుత్వ డబ్బులతో ప్రభుత్వమే సొంత ట్రాక్టర్లను కొని ఉంటే ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యేవి కావని అన్నారు. దారి మలుతున్న అక్రమ నిధులకు అడ్డుకట్టపడేలా ప్రభుత్వ ధనాన్ని స్వచ్ఛందంగా ప్రజల సేవలకే అంకితం చేసేలా ఖర్చు చేయడం పట్ల ఎమ్మెల్యే పులివర్తి నాని పనితీరుపై హర్షాతి హర్షాలను వ్యక్తం చేశారు. ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ పథకం ద్వారా అందించిన ట్రాక్టర్ తో పారిశుధ్యం పనులపై సమిష్టి బాధ్యతతో సమిష్టి గా కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం లోఈ ఓ పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి, సెక్రటరీ రామ్ మోహన్ మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ ,మాజీ వైస్ ఎంపీపీ సునీత దాము,గ్రామ అధ్యక్షులు చిట్టి వెంకటరత్నం,సుబ్రహ్మణ్యం,డిష్ మణి,లోకనాథం, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# రేనువేషన్ ఈసీఈ గ్యాలరీ హాల్ ను ఇంచార్జి ఉపకులపతి ప్రో కె వి ఎస్ జి మురళీకృష్ణ ప్రారంభించారు

**కాకినాడ బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్** : జే ఎన్ టి యు కె ప్రాంగణంలో సోమవారం ఉదయం యు సి ఈ కే ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్





ఈసీఈ విభాగం నందు నవేకరించిన రెనోవేషన్ ఈసీఈ గ్యాలరీ హాలును ఇన్చార్జి ఉపకులపతి ప్రో కే వి ఎస్ జి మురళి కృష్ణ ప్రారంభించారు. ఈసీఈ విభాగాధిపతి డా.బి లీలాకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ఉపకులపతి ప్రో. కె. వి. ఎస్. జి. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా రెక్టార్ ప్రో కె వి రమణ, ఇంచార్జ్ రిజిస్టర్ ప్రో. వి.రవీంద్రనాథ్, అతిథులుగా యూ సి ఈ కే ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రో. ఎన్ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ అకాడమిక్ ప్రొజిబిఎస్ఆర్ దీక్షితులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రోకీ వి ఎస్ జి మురళీకృష్ణ మాట్లాడుతూ తనకు జేఎన్టీయూకే ఈసీఈ గ్యాలరీ హాల్ తో ఉన్నటువంటి మధురస్మృతులు మరి ఎక్కడ ఉండవన్నారు. యు సి ఈ కే అద్యపకులకు ఈ హాలుతో అవినాభావ సంబంధం ఉందని ఈసీఈ గ్యాలరీ హాల్ ఒక అద్భుతమైన కళ వేదిక అని మరల దీనికి పూర్వ వైభవం వస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసిస్తే నాలుగేళ్ల తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాలలో నిలుస్తారు అన్నారు. తాను అధ్యాపకునిగా చేరిన తొలి నాళ్లలో ఇక్కడ విద్య పరంగాను సాంస్కృతికపరమైన ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈసీఈ గ్యాలరీ హాల్ వివేకరణకు సహకరించిన చీఫ్ ఇంజనీర్ ప్రో.వీ శ్రీనివాసులు ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ ఇంజనీర్ డాక్టర్. ఎన్. సుమతిల ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రెక్టార్ ప్రో. కే.వీ రమణ మాట్లాడుతూ బీటెక్లో ఈసీఈ విద్యార్థిగా ఇక్కడ చదువుకున్నానని సి. ఎస్.సి అధ్యాపకునిగా ఈసీఈ గ్యారలీ హాల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించానన్నారు. ఇక్కడ చదువుకున్న వారు ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారు అన్నారు. ఇన్చార్జి రిజిస్టర్ ప్రో. వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఈసీఈ గ్యాలరీ హాలుకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ద ఈసీఈ ప్రిసైజ్ వ్యాల్యూ 1 ఇష్యూ 4 మ్యాగ్జైను ఇంచార్జ్ ఉపకులపతి ప్రో కివిఎస్‌జి మురళీకృష్ణ ఆన్లైన్లో ఆవిష్కరించారు. అనంతరం రిటైర్డ్ ప్రొఫెసర్లైన ప్రో.మురళీధర్ శర్మ, ప్రో. బి.ప్రభాకర్ రావు, ప్రో ఐ శాంతిప్రభలను అతిథులు శాలువాతో సత్కరించి మెమొంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రో వి శ్రీనివాసులు డైరెక్టర్లు ప్రో. ఎ. ఎం.ప్రసాద్ ప్రో ఎన్ బాలాజీ బ్రో కే పద్మప్రియ మాజీ ఉపకులపతులు శ్రీనివాస్ కుమార్ ప్రో.కే పద్మరాజు సీఈసీ భాగం అధ్యాపకులు ఇంజనీర్ విభాగం అధికారులు నాన్ టీచింగ్ సిబ్బంది పూర్వ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మీరు విద్యార్థుల సంఖ్య పెంచండి, పాఠశాల అభివృద్ధి నేను చూసుకుంటా..

**: మాజీ మంత్రి ప్రత్తిపాటి**

**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 06సూర్య న్యూస్ :** చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పే విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కంటే మిన్నగా వ్యవహరించాలని, ప్రతి



విద్యార్థిని తమ సొంత బిడ్డలానే చూడాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం ఆయన పురుషోత్తం పట్నం లోని మున్సిపల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులు మాజీమంత్రిని కోరారు. వారి విజ్ఞప్తిని తప్పకుండా పరిశీలిస్తానని చెప్పిన ఆయన, అక్కడ విద్యార్థులు తక్కువగా ఉండటంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. 5 గురు టీచర్స్ ఉంటే కనీసం 100 మంది విద్యార్థులు ఉండాలని, కానీ ఇక్కడ తక్కువగా ఉన్నారని, దీనిపై మీరు ఏమి చర్యలు తీసుకున్నారని పుల్లారావు ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠశాలకు అవసరమైన పనులు చేయించాలని ఉపాధ్యాయులుగా మీరు అడగడం మంచిదేనని, అది మీ బాధ్యతని, అదే సమయంలో విద్యార్థుల పెంపుపై కూడా మీరు దృష్టి పెట్టాలని మాజీ మంత్రి హితవు పలికారు. పిల్లల సంఖ్యను పెంచడం మీ బాధ్యత అయితే, పాఠశాలను అభివృద్ధి చేయడం నా పని అని ఈ సందర్భంగా పుల్లారావు తేల్చిచెప్పారు. మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసిన ఆయన, పిల్లలకు పెట్టే ఆహారం విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగడానికి వీల్లేదని, వంటవారు రుచిశుచి విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని మాజీమంత్రి సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థులు ఉండాలని మాజీ మంత్రి ఉపాధ్యాయులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకోసం ప్రవేశపెట్టిన నూతన పథకాలు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగం పటిష్టత కోసం చేపట్టిన సంస్కరణల గురించి తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందని మాజీ మంత్రి స్పష్టంచేశారు.

# ఈ ఐదేళ్లు రాష్ట్రం గందరగోళంగా ఉంటది

**ప్రజలకు సంకేతం ఇచ్చిన మాజీ సీఎం కిరణ్ కుమార్ హాట్ కామెంట్**

**పదవులు శాశ్వతం కాదు, ప్రజాసేవే ముఖ్య...మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు**

**నెల్లూరు బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్** ఐదేళ్లు పాటు రాష్ట్రం గందరగోళంగా ఉంటది అని ప్రజలకు సంకేతం ఇచ్చిన మాజీ సీఎం కిరణ్ కుమార్ హాట్ కామెంట్ చేశారు. సోమవారం బీజేపీ కార్యాలయం లో పత్రిక విలేకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అయన మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదు, ప్రజాసేవే ముఖ్యమని తెలిపారు., తన హయాంలో నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. నెల్లూరులోని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశానని,ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రి మరియు రెండు రెవిన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో రెండు మున్సిపాలిటీల స్థాపనలను ఆయన ప్రస్తావించారు. నేనూ ముఖ్యమంత్రి హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీ మరియు ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. పదవులు పొందడం, కోల్పోవడం నుదుటి రాతే తప్ప మన చేతుల్లో లేదని, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు. తనకు ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే సీటు ఇవ్వబోతున్నారన్న ప్రచారాన్ని



ఖండించారు. తన హోదాకు తగిన ప్రశ్నలు అడగాలని సూచించారు. "జీవితంలో ఏ పదవి శాశ్వతం కాదు, కేవలం 'మాజీ' అనేది మాత్రమే శాశ్వతం" అని చమత్కరించారు. తగిన సమయంలో బీజేపీ నాయకులుగా ప్రజల ముందుకు వస్తామని, జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాల పునర్ విభజన త్వరలోనే జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శీపరెడ్డి వంశీధర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు , వాకాటి నారాయణరెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్ ,ఆంజనేయ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు యరాబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, ఇండ్ల రాఘవేంద్ర , మ%శీ%డ్ల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు పరుశురాం , దాసరి ప్రసాద్ ,చిలకా ప్రవీణ్, గుత్తా అశోక్ నాయుడు, ప్రసాద్, పొట్లూరు శ్రీనివాసులు, ముక్కు రాధాకృష్ణ గౌడ్, మల్లీ రవి ,పద్మ, చిలకల ప్రవీణ్ రెడ్డి, రాములు ,ధనుష్, పిడుగు లోకేష్ ,ముని, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు ధ్యేయం

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆహార భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే**

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాతయ్య



మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు. ఆహార భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి శ్రీకారంచుట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించారు అని అన్నారు. ఈ పథకం వల్ల 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందన్నారు. మధ్యాహ్నం భోజన పథకానికి రాబోయే 3 నెలల కోసం తమ ప్రభుత్వం రూ.27.39 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి మరో రూ. 85.84 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతో పేద కుటుంబాల పిల్లలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. దీనివల్ల ఉన్నత విద్యకు సంబంధించి డ్రాప్ అవుట్లు తగ్గే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో సదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పస్తులతో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండబోదన్నారు. విద్యతోనే పేదల తలరాతలు మారుతాయి అని, ఆర్థిక అవకాశాలు మెరుగుపరుచుకునే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య గారు తెలిపారు ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు,%ణజ% 4 కెనాల్ చైర్మన్ చిట్టూరి సుభాష్,మాడుగుల సురేష్ (పోలంపల్లి), పెంటేల నరేష్, కన్న రవి, బొల్లు వెంకటేశ్వరరావు, కరణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు బత్తుల బలరాం దంపతులు

**ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో... జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవ కరపత్రాలు విడుదల చేసిన**





**తూర్పుగోదావరి /రాజానగరం జనవరి 06 సూర్యా న్యూస్:** ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 ,6 న జరిగే జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవముల కరపత్రాలను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మి , యువజన నాయకులు తోట పవన్ కుమార్ చేతుల మీద విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఒక భాగంగా ఉన్నాయని వాటిని రక్షించుకోవాలని అన్నారు. గిరిజన చరిత్ర, సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుకునేందుకు జాతీయ స్థాయిలో గిరిజన సాంస్కృతిక మహోత్సవం జరపడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కరంసి అక్కులప్ప నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడవత్ విష్ణునాయక్ టీఎస్ఎఫ్, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కఠినంగా శిక్షించాలి

**దళితుడి ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన వారిని**

**- ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ**


**కర్నూలు బ్యూరో జనవరి 06 సూర్య న్యూస్:** దళితుడి ఇంటిపై పెట్రోల్ పోసి ఇంటిని బూడిద చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అలాగే వారికి ప్రభుత్వం తరఫున తక్షణమే



నష్టపరిహారాన్ని కూడా చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కర్నూలు సునయన ఆడిటోరియంలో జరిగిన ప్రజా స్పందన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఇంటిని బూడిద చేసి 20 లక్షలు ఆస్తి నష్టం కలిగించి నెల రోజులు అవుతున్నా పి ఓ టి యాక్ట్ చట్టం ప్రకారం తాసిల్దార్ అట్రాసిటీ ప్రాంతాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దళితులపై దాడులు జరుగుతున్న అట్రాసిటీ ప్రాంతాన్ని సందర్శించకుండా నిర్లక్ష్యం చేయడం తగదని హెచ్చరించారు. బాధితులకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయం నిధులు మంజూరు చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషకు బాధితులతో కలిసి వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం చెల్లెలు చలమల గ్రామంలో డిసెంబర్ 5వ తేదీన రాత్రి 7 గంటల సమయంలో మాదిగ అగరమ్మ ఇంటిపై దళితేతర కులానికి చెందినవారు పెట్రోల్ బాటిల్లు తీసుకొని ఆమె ఇంటిపై చల్లి నిప్పంటించి ఇల్లు ని కాల్చి బూడిద చేశారు ఇంటిలో ఉన్న దాదాపు 20 బస్తాల వేరుశనగలు 50 సంచులు ఉల్లిగడ్డలు 8 తులాల బంగారం 60 సంచుల బుడ్డలు 11 లక్షల 50వేల రూపాయలు నగదు ఖాళీ బూడిద అయిపోయాయి ఇల్లంతా బూడిద అయిపోయిన తర్వాత ఫైర్ ఇంజన్ వచ్చి ఆర్పడమైనదని, ఆలోపే ఇల్లు మొత్తం బూడిదవడంతో ఏమి చేయని స్థితిలో ఫైర్ స్టేషన్ వాళ్ళు ఉండిపోయారు ఇల్లు పై పెట్రోల్ పోసి నిప్పంటించి ధ్వంసం చేసిన వారిపై దేవనకొండ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నెంబర్ 170/2024 అట్రాసిటీ కేసు నమోదు అయింది కేసు నమోదయి దాదాపు నెలరోజులవుతున్న దేవనకొండ ఎమ్మార్వో గాని పత్తికొండ ఆర్డిఓ గాని ఆ ప్రాంతాన్ని సందర్శించి దళితులకు రక్షణ కల్పించి నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాల్సిన అధికారులు అట్రాసిటీ ప్రాంతాన్ని సందర్శించకుండా నిర్లక్ష్యం చేయడం న్యాయం కాదు ఇప్పటికైనా రెవెన్యూ వారు అట్రాసిటీ జరిగిన వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉండి వారికి చట్టం ప్రకారం రావాల్సిన సాంఘిక సంక్షేమ శాఖ ఆర్థిక సహాయం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. స్పందించిన కలెక్టర్ పత్తికొండ ఆర్డిఓ దేవనకొండ ఎమ్మార్వోతో చరవాణి లో మాట్లాడుతూ తక్షణమే చెల్లెలు చలిమల గ్రామానికి పోయి దళితులను సందర్శించి వారికి నిత్యవసర సరుకులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోచుంచు ఎర్రగుడి కత్తి నాగేష్ మాదిగ,వెంకటేష్ మాదిగ రేగులపాడు కత్తి రమణ మాదిగ చుంచు ఎర్రగుడి మాజీ సర్పంచ్ సుంకన్న మాదిగ చెల్లెలు చలమ గ్రామస్తులు రమణ మాదిగ చిన్న ఆంజనేయ మాదిగ సంజప్ప మాదిగ గోవిందు మాదిగ రామాంజనేయులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది వసతి గృహాల నిర్మాణ పనుల పరిశీలన

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 06 సూర్య న్యూస్ :** శ్రీశైలం ప్రాజెక్టుకాలనీలో దేవస్థానం నిర్మించుచున్న సిబ్బంది వసతి



గృహాల నిర్మాణపు పనులను సోమవారం రోజున కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ నిర్మాణానికి సంబంధించిన పనులన్నింటినీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా వసతిగృహాల వద్ద సీ. సీరోడ్లు మరియు మురుగునీటి వ్యవస్థ సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అలాగే విద్యుత్ సరఫరాకు సంబంధించి హెచ్. టి. యార్డు పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాల



న్నారు. అదేవిధంగా సిబ్బంది వసతిగృహాలకు మంచినీటి సరఫరాకై నిర్మాణంలో ఉన్న నీటిసంపుల పనులను మరింత వేగవంతం చేసి, వాటికి అవసరమైన మోటార్లను కూడా ఏర్పాటు చేసే పనులను త్వరితగతిన పూర్తి కావాలన్నారు. అదేవిధంగా నిర్మాణంలో పూర్తిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ఏ చిన్నపనిలో కూడా నాణ్యతపరంగా రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. రాబోవు ఫిబ్రవరి మాసం చివరి వారానికంతా అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. కాగా మొత్తం 3 నమూనాలలో అనగా 1- బి.హెచ్. కె. స్మాల్, 1- బి. హెచ్. కె. బిగ్ మరియు 2 -



బి.హెచ్.కె బిగ్ పేర్లతో వీటిని దేవస్థానం నిర్మించింది. 1 - బి.హెచ్.కె స్మాల్ నందు 108 గృహాలు, 1 - బి. హెచ్. కె. బిగ్ నందు 108 గృహాలు, 2 బిహెచ్ కె నందు 81 గృహాలుగా మొత్తం 297 గృహాలు నిర్మించనున్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.చంద్రశేఖరశాస్త్రి, పి.వి.సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.